★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

RNI APTEL /2006/17980    Postal Regd.No. VSP-142/2012-2014

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly, REGD. NEWS PAPER

Head Office : FLAT NO. 208, RAMYA RESIDENCY AMBEDKAR NAGAR, ARILOVA, VISAKHAPATNAM-530 040 ANDHRA PRADESH, INDIA. 9490266640, 9346960601.

Published from VISAKHAPATNAM    సంపుటి : 6    సంచిక : 9    ఎడిటర్ : వై.కనకరాజు    2012 ఫిబ్రవరి 1-15    పేజీలు : 8    ₹ : 5


★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును ★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




పరమాత్మను ఒకటి అడిగితే ఒకటే వస్తుంది. అడక్కపోతే అన్నీ వస్తాయి
- డా. టి.కె.వి. రాఘవన్
ప్రముఖ హైందవ పండితులు



మన బట్టలు ఉతికి శుభ్రపరిచే చాకలి ఊళ్లో ఉన్నాడు గాని మన బ్రతుకులను ఉతికే చాకలి లేడు. యేసుక్రీస్తు పరమ చాకలి.
- అపో. అద్దంకి రంజిత్ ఓఫీర్
ఓఫీర్ మినిస్ట్రీస్, హైద్రాబాద్



పాపానికి పెరుగుదల ఎంతగొప్పగా ఉంటుందో పునాదులు అంత బలహీనంగా ఉంటాయి
- కళ్యాణ్‌రామ్, కత్తి సినిమాలో




★ ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు. మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును.

★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

జనవరి పేపర్లో 'వరపుత్రుడు' అని మన ప్రభువైన యేసుక్రీస్తుని వర్ణించాం. అందు బైబిలు బోధకులు, రచయితలు చేస్తున్న పొరబాట్లనూ కాస్త చర్చించాం. బైబిలును మరింత ఎరిగేందుకు.. వివరించేందుకు దైవాత్మ తోడుండాలి. అట్టివారు దేవున్ని ఏ మనిషితోనూ పోల్చరు. సమానునిగా చేసి మాట్లాడరన్నది తెలిపాం. 'వరపుత్రుడు' అని ఈ లోకాన అనదగిన అర్హత కేవలం మన ప్రభువైన యేసుక్రీస్తుకే ఉంది. ఇది బైబిలు చెప్పిన 'సత్యము'. అలా 'వరపుత్రుడు' అని ఎవర్ని గురించీ స్వసాక్ష్యమిచ్చుకున్న మరోగ్రంథాన్ని మనం ఈ లోకాన చూడలేం, వినలేమని బైబిల్లో నిష్ణాతులెందరో చెప్పుట మనకానందం. 'వరపుత్రుడు' యేసు అని మరింత విపులంగా ఎరుగుటకు మీకిదే మా అక్షర స్వాగతం!

'వరము' అంటే రక్షించుటకు లేక మేలులు పొందేందుకు ఉపయోగకరమైనదని సామాన్యంగా చెబుతుంటారు. దీన్ని మన తెలుగు సాహిత్యంలోగాని, పూర్వపుగాథల్లో గాని వింతగా వర్ణించేవారు. 'వరము' పొందినవారు చేసే అద్భుతాలను గురించి లెక్కకు మించి చెబుతూ ప్రాచుర్యం జేసేవారు. కొందరైతే తమ ఊహకొచ్చేదంతా నిజమైనట్లు చదువరులను భ్రమింపజేసేవారు. ఏదేమైనా వాటిని నమ్మేవారు, నమ్మనివారూ ఉన్నారు.

**★ మనకు 'కుమారుడు' అనుగ్రహించబడెను**

ఇది మన ప్రభువైన యేసుక్రీస్తును గురించి దేవుని మాటగా ప్రవక్తద్వారా బైబిల్ చెప్పింది. ఆయన తాను జీవించిన కాలంలో ఏం చెప్పారు? వాటిని బైబిల్లో గ్రంథస్తం చేసినవారు వాటిని గురించేమన్నారు? అవి ఎంతవరకు నమ్మొచ్చు? పరిశోధనలో అవి నిలబడి సత్యమని నిరూపించుకోగలవా? ఇత్యాది ప్రశ్నలెన్నో వేసుకుంటూ వాటిని పరిశోధిస్తుంటే... 'యేసుక్రీస్తు' ఈ లోకానికి 'వరముగా' దేవునిచే పంపబడినవారని సులువుగానే తెలుస్తుంది. తద్వారా దేవునిచే వరముగా

2లో

## ఓటర్లను చైతన్య పరచాలి : హజారే



ఓటర్లను చైతన్య పరిచేందుకు 2014 సార్వత్రిక ఎన్నికల సమయంలో దేశవ్యాప్తంగా పర్యటిస్తానని సామాజిక వేత్త అన్నా హజారే తెలిపారు. అనారోగ్యం కారణంగా ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలకు వెళ్లలేకపోతున్నట్లు తెలిపారు.

## 80 శాతం ఉద్యోగాలు స్థానికవాసులకే!

రాష్ట్రంలో కొత్తగా స్థాపించే పరిశ్రమల్లోని ఉద్యోగాల్లో 80 శాతం తప్పనిసరిగా రాష్ట్రవాసులకే ఇవ్వాలనే నిబంధన అమలుకానుంది. దీనిని అమలు చేసే పరిశ్రమలకే రాయితీలు ప్రోత్సాహకాలను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇతర రాష్ట్రాల్లో ఈ నిబంధన ఇప్పటికే అమల్లో ఉంది.

## తపాలా ద్వారా రెవెన్యూ సేవలు

- తూ.గో జిల్లాలో విజయవంతం
- ఉత్తరాంధ్ర జిల్లాల్లోనూ అమలు

## పిల్లల మేథోశక్తి వృద్ధి తల్లి చేతిలోనే!

బాగోగులను చక్కగా చూసుకునే తల్లుల వల్ల పిల్లల మేథోశక్తి గణనీయంగా పెరుగుతుందని అమెరికా శాస్త్రవేత్తల పరిశోధనలో తేలింది.


NORTH EAST WEST SOUTH

క్రైస్తవులు గలిబిలికిలోను కారాదు! / లేఖనములలో యెహోవా నామములు 2
దేవునికి సాటియైనవారెవరూ లేరు 3
సేవకు సహకరించువారు నశించిపోరు 4
అడుక్కోవడమే పనిగా..! (చాకిరేవు) / బైబిల్ గురించి కొంత..! 5
'క్రీస్తు సంఘము' అన్న పేరుంటే చాలా? 7
రెవ.పురుషోత్తము చౌధరిని విశాఖవాసులకు సజీవంగా చూపిన నాటకం 8


## పేదలకు కోర్టుల్లో ఉచిత న్యాయసేవలు



లక్షలోపు ఆదాయమున్న పేదలకు కోర్టుల్లో ఉచిత న్యాయసేవ అందించనున్నారు. అర్హులైన పేదలకు న్యాయశాఖ ద్వారా గుర్తింపు కార్డులు జారీ చేస్తారు. ఖర్చులు భరించే స్తోమత లేక కోర్టుకు వెళ్లలేని పరిస్థితి పేదలకు తలెత్తకూడదన్న ఉద్దేశంతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ గుర్తింపు కార్డుల జారీపై నిర్ణయం తీసుకున్నారు.


**టూకీగా :**



**● భారత కమ్యూనిస్టు పార్టీ (మార్కిస్టు) రాష్ట్ర కార్యదర్శిగా బి.వి. రాఘువులు 5వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మంలో జరుగుతున్న 23వ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. 81 మంది ప్రతినిధులతో ఈ కార్యవర్గాన్ని ఎన్నుకోగా, ఇందులో ఖమ్మం, నల్లగొండజిల్లాలకు అత్యధిక ప్రాతినిధ్యం దక్కింది.**


**● గ్రామీణ ప్రాంతాల్లో పెద్దఎత్తున బస్సు సౌకర్యం కల్పనకు ఆర్థిక సహాయం చేసేందుకు కేంద్రప్రభుత్వం ముందుకొచ్చిందని ఆర్టీసీ ఎండి తెలిపారు.**

## అంగారకుడిపై జీవానికి అవకాశం లేదని తేల్చిన బ్రిటన్ శాస్త్రవేత్తలు




అంగారక గ్రహంపై కోట్ల ఏళ్ల పాటు పొడిగా ఉండే పరిస్థితులు కొనసాగాయని బ్రిటన్ ఖగోళ శాస్త్రవేత్తలు తాజాగా వెల్లడించారు. ఈ గ్రహంపై జీవులు ఉండే అవకాశాలు లేవని స్పష్టం చేశారు. 2008లో నాసా ఫోనిక్స్ మిషన్ ద్వారా అంగారక గ్రహం ఉపరితలం నుంచి మట్టి నమూనాలను సేకరించారు. వాటిపై లండన్ ఇంపీరియల్ కళాశాల శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. అరుణ గ్రహంపై సుమారు 60 కోట్ల ఏళ్లపాటు తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు కొనసాగాయని వెల్లడించారు. ఇన్నేళ్లపాటు గ్రహం ఉపరితలం పొడిగా ఉండటం వల్ల జీవజాతులు మనుగడ సాగించేందుకు అవకాశం లేదని పేర్కొన్నారు. తాజా పరిశోధన ఫలితాలను 'జియోఓ ఫిజికల్ రీసెర్చ్ లెటర్' జర్నల్‌లో ప్రచురించారు. అంగారకుడిపై జీవం ఉనికిపై పరిశోధనలు చేసేందుకు అమెరికా, ఐరోపా అంతరిక్ష సంస్థలు ప్రత్యేక ప్రాజెక్టుల కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి.

## కిడ్నీలో రాళ్లకు ఆధునిక చికిత్స!



కిడ్నీలో రాళ్ల సమస్యకు అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన చికిత్స త్వరలో అందుబాటులోకి రానుంది. ముఖ్యంగా వ్యోమగాముల కోసం అభివృద్ధి చేస్తున్న ఈ పరిజ్ఞానం సాధారణ ప్రజలకు ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. నీళ్లు ఎక్కువగా తాగటం ద్వారా కిడ్నీల్లోని రాళ్లు వాటంతటవే బయటకు వెళ్లిపోతాయని సాధారణంగా భావిస్తుంటారు. కాని కొన్నిసార్లు శస్త్రచికిత్స అనివార్యమని గుర్తించాలన్నారు. తాము 'ట్వింక్లింగ్ ఆర్టిఫాక్ట్' పేరుతో అభివృద్ధి చేస్తోన్న పరిజ్ఞానం ద్వారా అల్ట్రాసౌండ్ తరంగాలు ఆ రాళ్లను నెట్టడం వల్ల వాటంతటవే బయటకు వెళ్లిపోతాయన్నారు. తద్వారా శస్త్రచికిత్సను నివారించొచ్చని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును పలు రక్షణ సంస్థలతోపాటు, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్, వాషింగ్టన్ వర్సిటీలు సమర్థించాయని వెల్లడించారు.

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము



★ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు. మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును.
★ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

(మొదటిపేజీ తరువాయి..)

మనకు అనుగ్రహించబడిన దైవకుమారుడనీ గ్రహించ గలం. ఆ విధాన ఈ లోకానికి పరలోకంనుంచి ఏతెంచిన 'వర పుత్రుడనీ' సుళువుగానే గ్రహించగలం.

యేసైనా, ఆయన శిష్యులైనా లేక బైబిల్లో ఆయన్ను గురించి సాక్ష్యమిస్తూ వ్రాసిన వారైనా లోకానికి చెప్పిందొకటే...

యేసుక్రీస్తు మనకు దేవునిచే అనుగ్రమించబడిన 'వరపుత్రుడు' అని. వాటినే ఎందుకు నమ్మాలి? అన్న మరోప్రశ్న ఎవరిలోలైనా ఉదయిస్తే... యేసు చెప్పిన ఈ మాటలు అసత్యాలని నిరూపించాలి. ఆ మాటలు యేసుకు ముందు ఏ ఆధ్యాత్మిక నాయకులు చెప్పినవి కావు. ఆ మాటలు ఆయునకు ముందుగాని, వెనుకగాని ఎవ్వరూ చెప్పినట్లు చరిత్రలో దాఖలాలు లేవన్నది ఎందరో క్రైస్తవపండితుల, పరిశోధకుల మాట.

దేవుని గురించి అందరి ఆధ్యాత్మిక నాయకుల్లా యేసు చెప్పలేదు. దేవుని గురించి చెబుతూ... దేవుడు మనకు 'తండ్రి' అన్నారు. ఇలా ఎవరూ చెప్పలేదు. దేవుడు మనకు తండ్రని మనమెరుగుట, నమ్ముట ఎంత సంతోషంగా ఉంటుందో మీకు నేను ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. దేవుని గురించి, దైవమానవ సంబంధాలను గురించి, అనుబంధాలను గురించి యేసు లోకానికి తెలిపినవి అసామాన్య సంగతులు. అలాగే 'మన శరీరాన్ని' గురించి చెప్పిన మాటలు మేధావులను సహితం ఆశ్యర్యంలోపడేస్తాయి. శాస్త్రవేత్తలను సహితం సంభ్రమాశ్చర్యాలకు లోనుగావించ కమానవు. వాటిలో కొన్ని ఓసారి చదివి పరీక్షించాలని నా మనవి!

**★ నీ తలవెంట్రుకను నలుపుగా గాని తెలుపుగా గాని చేయలేవు.**

**★ మీలో నెవడు చింతించుటవలన తన యెత్తు మూరెడెక్కువ చేసికొనగలడు?**

పై రెండుమాటలు యేసుక్రీస్తు పలికి దగ్గరదగ్గర రెండువేల సంవత్సరాలు గతించాయి. ప్రస్తుత మానవ విజ్ఞానం ఎన్నో నూతన ఆవిష్కరణలు చేస్తున్నా ప్రభువు పలికిన పై రెండుమాటలు అలా నిలిచే ఉన్నాయి. తలవెంట్రుకలను శాశ్వతంగా నలుపుచేసేవి, మన ఎత్తును పెంచే మందులు కనిపెట్టలేకపోయారు. 'ఆకాశము భూమి గతించును గాని నా మాటలెంతమాత్రమూ గతించవని' ఆనాడే ప్రభువు పలికారు. కాబట్టే మనుష్యులు ఆయా ఔషదాలు కనిపెట్టలేకున్నారన్నది, కనిపెట్టలేరన్నదీ మా నమ్మకం. దేవుని వలన లోకానికి వరముగా దయచేయబడిన ప్రభువైన యేసుక్రీస్తు పలికిన మాటలు నాటి నుంచి ఏనాటి వరకైనా మనుష్యులపై తమ ప్రభావాన్ని చూపుతూనే ఉంటాయి. వాటిని విశ్వసించిన ఎందరో బ్రతుకులను అవి మార్చాయి. అట్టి శక్తి ఆయన మాటల్లో ఉంది. మనసులను మార్చే శక్తి, తద్వారా దైవచిత్తానుసారంగా జీవించేభక్తి కలిగున్నారన్నది అట్టివారిని పరీక్షిస్తే తెలుస్తుంది.

# మినిస్ట్రీలు... మేడిపళ్లేనా!

**మేడిపండు పొట్టవిప్పి చూస్తే పురుగులుండన్నది చిననాడే మనం నేర్చుకున్న పద్యభావం. నేడు పరిచర్యలు చేస్తున్నామన్న మినిస్ట్రీల్లో అత్యధికం మేడిపండు కోవకే చెందుతాయన్నది ఆయా మినిస్ట్రీలతోనే చాలా విధాలుగా సంబంధాలున్న వారి సాక్ష్యాలు. మినిస్ట్రీల అధిపతులు ఈ విషయంలో జాగ్రత్తపడాలి. సరిచేసుకోవాలి. లేకుంటే సర్వ నాశనం తప్పదంటున్నారు బైబిల్‌లో దేవుని మనసెరిగిన విశ్వాసులు, క్రైస్తవేతరులు కూడా. దొరల సొమ్ములతో సక్రమ సేవ చేయని ఎన్నో మినిస్ట్రీలు ఇప్పటికే సర్వనాశనమయ్యాయి. జాగ్రత్త సుమా! ఈ విషయాన్ని 'క్రైస్తవనాడు' కూడా గతారేండ్లనుంచి చెబుతూనే ఉంది.**


# ఇంటికో డాక్టర్!

క్రైస్తవ సేవక, నాయకుల్లో ప్రతి ఇంట్లోను ఓ డాక్టరు! డాక్టరంటే వైద్యానికి సంబంధించిన డాక్టరనుకునేరు!! కాదు కాదు 'డాక్టరేట్' పట్టా పుచ్చుకున్నవారు. ప్రతి ఇంట్లోను ఓ డాక్టర్ ఉండుట ఇతరుల్లోనే గాక, మనలోను అనేకులో చర్చకు దారితీస్తుంది. 'డాక్టరేట్' పొందుట ఇంత సుళువా అంటున్నారు. అవును సుళువే మరి, వీధికొక బైబిల్ కాలేజీ లేక యూనివర్సిటి పుట్టుకొస్తే! 'డాక్టరేట్', రెవరెండ్, బిషప్ తదితర బిరుదులు పొందాలన్న పిచ్చి ఉన్నవాళ్ల దగ్గర అవి వీలున్నంత మట్టుకు దండుకుంటున్నాయి. వాటికి ఏ విలువా ఉండదు. అర్హతలు, సౌకర్యాలసలే ఉండవు. తమ పబ్బం గడుపుకోడానికి అవి వీధికొకటి పుట్టగోడుగుల్లా పుట్టుకొస్తునే ఉన్నాయి. అర్హతల్లేని అవి ఇస్తున్న డాక్టరేట్లకు విలువే లేకున్నా, తమ పేర్లకు ముందర 'డా.' అన్న అక్షరాన్ని తగిలించుకోడానికి ప్రాధాన్యతనిస్తూ తెగ మురిసిపోతున్న వారిని అమాయకులనుకోవాలా? 'వెర్రి' వాళ్లనుకోవాలా? అన్న చర్చలు అధికంగానే ఉన్నాయి. 'లోకంలో' ఓ యూనివర్సిటీ 'డాక్టరేట్' ఇవ్వాలంటే అందుకెన్నో ప్రామాణికాలుంటాయి. 'లోకం' క్రైస్తవుల్ని అనుసరించాలి. అందుకు విరుద్ధంగా క్రైస్తవుల్లో అనేకులు ఇటువంటి పిచ్చిలో కొట్టుమిట్టాడుతూ లోకాన్ని అనుసరించుట కడుశోచనీయం. క్రైస్తవులంటే లోకానికి సేవకులు. పరలోక సంబంధ యాజకులు. లోకాన్ని తమ బోధలతో ప్రభావితం చేసి, క్రీస్తు మార్గాన్ని చూపి దాన్ని అనుసరింపజేసేవారు. లోకాతిశయాలకు వెంపర్లాడని వారు.

**అవునా? కాదా?**



## పావురం పరిశుద్ధాత్మ దేవుడా? అలా చెప్పేవారికి, చూపేవారికి బుద్ధిజ్ఞానం ఉందంటారా? బైబిల్లో వచనాలు అర్థమయ్యాయంటారా?



**సిలువ రూపాన చెక్క, ముళ్ల కిరీటంలా చక్రం, దానికో చున్నీలా కన్పడే వస్త్రం అందంగా కన్పడొచ్చు. కన్పడినంత మాత్రాన అవి క్రీస్తుకు సాదృశ్యం కాదు. సారూప్యాలు అసలేకావు. యేసుని స్ఫురణకు తెచ్చే మానవరూపం ఆ సిలువనే చెక్కపై లేకుంటే దానికి విలువేంటన్నది బైబిల్లో పట్టున్నవారి మాట. అలా బోధించు వారికి అది తెలిసేదెన్నడో?**

**పై రెండింటికి సంబంధించిన వివరణ త్వరలో.. 'క్రైస్తవనాడు'ను మిస్సవకండి.**

**నీ 'లో' ఉన్న దెవరు?**

**దేవుడుంటే...** శాంతి సమాధానాలంటే ఏంటో, తద్వారా మనిషి ఎంత సుఖశాంతులతో జీవిస్తాడోనన్న దానికి సజీవసాక్ష్యంగా లోకానికి నీవు కనబడతావు. అందరూ అలా ఉండాలన్నదే 'దేవుని చిత్తం'.

# లేఖనములలో యెహోవా నామములు



**బ్రదర్ ఎస్.ఆర్. తిరుగుళ్ల, చీపురుపల్లి**

| క్ర.స. | పేరు | లేఖన భాగము | నామార్థము |
|---|---|---|---|
| 1. | యెహోవా యీరే | ఆది22:14 | దేవుడే చూచుకొనును(అనుగ్రహించును) |
| 2. | యెహోవా రొఫెకా | నిర్గమా15:26 | నిన్ను స్వస్థపరచు యెహోవా |
| 3. | యెహోవా నిస్సీ | ॥ 17:15 | యెహోవాయే నా ధ్వజము |
| 4. | యెహోవా ఎలోహెక | ॥ 20:2,5,7 | నీ దేవుడైన యెహోవా |
| 5. | యెహోవా మెవద్దిష్కెం | ॥ 31:13 | నిన్ను పవిత్రపరచు దేవుడు |
| 6. | యెహోవా షాలోమ్ | న్యాయాధి6:24 | యెహోవా సమాధాన కర్త |
| 7. | యెహోవా త్సెబహోత్ | 1సమూ1:3 | సైన్యములకధిపతియగు యెహోవా |
| 8. | యెహోవా హెలియెన్ | కీర్తనలు7:17 | సర్వో(మహో)న్నతుడైన దేవుడు |
| 9. | యెహోవా రోహి | ॥ 23:1 | యెహోవా నా కాపరి |
| 10. | యెహోవా హాసీను | ॥ 95:6 | మన సృష్టికర్తయైన దేవుడు |
| 11. | యెహోవా ఎలోహీను | ॥ 99:5,8,9 | మన దేవుడైన యెహోవా |
| 12. | యెహోవా సిడ్కేను | యిర్మి23:6 | యెహోవాయే మనకునీతి |
| 13. | యెహోవా షమ్మా | యెహె48:35 | యెహోవా యుండు స్థలము |
| 14. | యెహోవా ఎలోహే | జకర్యా14:5 | నా దేవుడైన యెహోవా |

## YouTube లో 'క్రైస్తవనాడు' పాఠకులకో సదవకాశం!

**ఇప్పటి వరకు బ్రదర్ వైకెయార్, వైయల్ రవిరాజుల కలం ద్వారా ఆశ్చర్యకర వివరణలు చదివారు.. ఇకముందూ చదువుతూనే ఉంటారు.**

**ఇకపై వారిని చూస్తూ వారి గలం ద్వారా వినగలరు.**

**మీ ప్రశ్నలు సందేహాలు సంధించండి...**

**వాటికి జవాబులు చూడండి!**

**బైబిల్లోగల మరనేక అంశాలపై ఆశ్చర్యకర వివరణలు కూడా చూచే అవకాశం... ఇంటర్‌నెట్ ద్వారా యూట్యూబ్‌లో వీక్షించగలరు.**

**youtube లోకెళ్లి christavanaadu అని టైప్ చెయ్యండి చాలు! ప్రస్తుతం రికార్డింగ్ జరుగుతోంది. త్వరలో అప్‌లోడ్ చేస్తాం. మా కొరకు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం.**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
సంపుటి : 6 సంచిక : 9 2012 ఫిబ్రవరి 1-15

# అన్యాయం



లోకాన అన్యాయమంటే న్యాయము కానిదని చెబుతారు. దానివల్ల జరిగే పరిణామాలు ఒక్కొక్కరి జీవితాన ఒక్కోలా ఉంటాయి. వాటివల్ల కొందరు పాఠాలు నేర్చుకుంటే మరికొందరు ప్రతీకారేచ్ఛతో రగిలిపోతుంటారు. ఏదేమైనా 'అన్యాయం' జరిగిన వారిని చూచి సానుభూతితో స్పందించే వారు నేడెక్కువగానే ఉన్నారు. అందుకు సంతోషం. అలా స్పందించే వారెక్కువలేని రోజులు గతంలో అనేకమున్నట్లు చరిత్ర చెబుతుంది. అందుక్కారణం ఆయాకాలాల్లో పాలకుల్లో గల వైఖరే. దాన్నెదిరించే తెగువ అప్పటి వారికి లేకపోవచ్చు. నేడు మనకట్టి స్థితిగాని పరిస్థితులుగాని లేవు. ఇందుకు నిదర్శనంగా దేశాన జరుగుతున్న సమ్మెలు, చర్చలు, దీక్షలను చూస్తున్నాం. 'అన్యాయం' జరిగిందనే విషయం బయటపడడంతోటే నాయకులు, వారి అనుచరులు, జనం వీధుల్లోకొచ్చేస్తున్నారు. గగ్గోలు పెట్టేస్తున్నారు. 'అన్యాయం' జరిగేందుకు గల కారణం ఎరిగి మరి భవిష్యత్తులో జరగకుండేట్లు ఏంచేయాలన్న దానిపై మాత్రం ఎవరూ ఏకీభవించట్లేదు. అందుకు తగ్గ చర్యలు తీసుకొనుటలో సఫలీకృతులవట్లేదు. ఈ స్థితి మారాలి. 'అన్యాయం' తెలియాలంటే ఎవరో ఒకరు దాన్ని అనుభవించాలి. మరెవ్వరూ భవిష్యత్తులో అలా అన్యాయానికి గురికారాదన్న సంకల్పంతో అందరూ ఏకీభవించాలి. అపుడే 'భావితరాలు' అన్యాయమంటే ఎంటో ఎరుగని తరాలుగా ఉంటాయి. అదే మనం మన తర్వాత తరాల వారికిచ్చే కానుక కావాలి. వారసత్వ సంపదలో ఇటువంటివెన్నో చేరాలి.

ఇక ఆధ్యాత్మికంగా చూస్తే దేవుడు దీర్ఘశాంతుడై ఎన్నో వందల సంవత్సరాలు వేచి తోటి జనాంగానికి ప్రకటించే రాజులు,యాజక, పండిత, పామరులచే తన చిత్తాన్ని వ్రాయించి భద్రపరచారు. అది నేడు మన చేతుల్లో బైబిలు రూపాన ఉంది. దాన్ని చదివి గ్రహించకపోవుట, నేర్చుకొనుటకు ఉత్సుకత చూపకపోవుట, ధ్యానించకపోవుట, తదనుగుణంగా జీవించకపోవుట మరెంతో 'అన్యాయం'! అవునోకాదో ఓసారి ఆలోచించండి. దేవుడు దీర్ఘశాంతుడేగాని శాశ్వతశాంతుడు కారు. దైవోగ్రత మీపైకి రాకముందే జాగ్రత్తపడి బైబిలును నేర్చుకోండి. తద్వారా దేవుడెట్టి మహిమ, శాంతి సమాధానాలు, ఐశ్వర్యానందాలు ఇస్తారో మీరే ప్రత్యక్షంగా మీ జీవితాల్లో చూడగలరు. ఇది నాబోటి వారనేకుల సాక్ష్యం. బైబిలు ద్వారా దేవుని ఎరుగుట మనకెంతో ఆశీర్వాదం. తద్వారా మనం అన్యాయానికి బహుదూరం!



★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 90

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.



బ్రదర్ వై.ఎల్. రవిరాజు
(ఎడిటర్ పెద్ద కుమారుడు)

# దేవునికి సాటి ఎవరు?

**★ గొప్ప కార్యములు చేసిన దేవా, నీతో సాటియైన వాడెవడు?**

టెక్నాలజీ అభివృద్ధికి ఆధారం ప్రకృతే! ప్రకృతిలో అనేక పదార్థాలను ఉపయోగించుకుంటూ టెక్నాలజీని అభివృద్ధి పరుస్తున్నారు. అలాగే ప్రకృతిలో ఉన్న జీవులను చూచి మరికొన్ని ఆవిష్కరణలు చేసారనీ మనకు తెలుసు. ఉదాహరణకు తూనీగను చూచి హెలీకాప్టర్‌ను, రోకలిబండిని చూచి రైలును ఇలా చెప్పుకుంటూపోతే కోకొల్లలు. ఏవి ఆవిష్కరించినా ముడిసరుకు ప్రకృతినుండే స్వీకరించబడిందన్నది నిజం.

ఆవిష్కరింపబడుచున్నవి ప్రకృతిలో కొన్నింటిని చూచుట లేక ఉపయోగించుట వలన మాత్రమే. అంటే దేన్నైనా ఆవిష్కరించేటప్పుడు అది ప్రకృతిలోగల ఏదో ఓ దానికి నఖలుగానే కన్పడుతుంది. దేవుడు ఈ సర్వసృష్టిని చేయుటకు మాదిరిగా దేన్ని తీసుకొని ఉంటారోనన్నది ఓ ప్రశ్నే. దానికి జవాబు దొరికే ఏకైక చోటు బైబిల్ అనే ఓ చిన్న పుస్తకం. కాని అందున్న సంగతులు అనంతం. పరిశోధించువారికి అవి ఆశ్చర్యానందాలు కల్గిస్తాయన్నది నిర్వివాదం.అందువల్ల దేవుని గూర్చి తెలుసుకోగోరువారు తప్పనిసరిగా బైబిల్‌ను చదివి ధ్యానించాల్సిందే. అందులో ఆయన మనస్సుంది. మనుష్యులకు ఆయన మహిమేంటో తెలియజేసే ఒకే ఒక గ్రంథం బైబిల్‌ని కలిగుండుట తద్వారా దేవుని, ఆయన కుమారుని ఎరుగుట మన భాగ్యం.

ఇక వివరణలోకి వెళ్దాం...

**★ ఆయన మాత్రమే ఆశ్చర్యకార్యములు చేయువాడు**

పై వాక్యంలో ఆయన 'మాత్రమే' అని వ్రాయుటకు కారణం ఇంకెవరూ లేరని, ఆశ్చర్యపోయే కార్యాలు దేవుడు తప్ప మరెవరూ చేయలేరని అర్థం.

**★ ఆకాశములు దేవుని మహిమను 'వివరించుచున్నవి' అంతరిక్షము ఆయన చేతిపనిని 'ప్రచురపరచుచున్నవి'**

వివరించుటకైనా, ప్రచురించుటకైనా జీవం ఉండాలి. నిర్జీవ వస్తువులు వివరించలేవు, ప్రచురించుటా జరుగదు. పై వాక్యాలనుబట్టి దేవుడు చేసిన సృష్టియావత్తుకు జీవముందని అర్థమౌతుంది.

దేవుని జ్ఞానం గూర్చి ఇటువంటి వచనాలు బైబిల్‌లో కోకొల్లలు. మచ్చుకో రెండు చదివారు. దేవుని గూర్చి ఇలా ధ్యానం చేసుకుంటూపోతే అనేక ఆశ్చర్యకర విషయాలు, అబ్బురపరచే వచనాలు బైబిల్లో చదువగలం. అలాగే దేవుడు పరిశుద్ధుడని బైబిల్‌లో మాత్రమే చూడగలం.

**దేవుడు (సత్యము) అంటే మూడు అక్షరాలు కాదు. మనం నిత్యజీవం పొంది, సర్వలోకులకు తండ్రియైన దేవుని చెంతకు చేర్చే సుళువైన మార్గం.**

అటువంటి దేవున్ని మనుష్యులతో సమానంగా పాపాల, దోషాల పుట్టగా అనేకులు చిత్రీకరించారు. వారి వారి గ్రంథాల్లో వివరించారు. అట్టివారినే దేవుళ్లగా వర్ణించారు..కొలుస్తున్నారు. మనుష్యుల్లా దేవుడే పాపానికి లోబడితే వారిని దేవుడనగలమా? దేవుడే అలా ఉంటే ఇక మనుష్యులు తప్పుచేయరా? చేస్తే తప్పేంటి? అని ప్రశ్నిస్తే అట్టి దేవుడనబడినవారి దగ్గర సమాధానం ఉంటుందా? ఆలోచించాలి! పాపాలను బట్టి మనుష్యులకు నరకదండనని అనేకమంది ఆధ్యాత్మిక గ్రంథకర్తలు రకరకాల పుస్తకాల్లో వివరించారు. వారు వివరించినది నిజమైతే ఈ లోకపాపాలకు లొంగిపోయి దేవునిగా పిలువబడుతున్న వారికే ముందుగా నరకదండన వేయాలి కదాయని ప్రశ్నిస్తే అవన్నీ దైవలీలల్లో భాగాలని సమర్థించుకోజూచుట వింటున్నాం.. చూస్తున్నాం.

దేవునికి, పాపానికి సంబంధమే లేదని బైబిల్ ఘంటాపథంగా చెబుతుంది. పాపము సాతాను సంబంధమనీ చెబుతుంది. సర్వోన్నతుడైన దేవున్ని అన్వేషించే పనిలేకుండా బైబిల్ గ్రంథాన్ని దేవుడు మనకిచ్చారు. 'అందుకు దేవునికి స్తోత్రము'. బైబిల్ ద్వారా తెలుసుకున్న విషయాలను ఎదుటివారికి తెలియజేస్తూ ముందుకుసాగాలి. దేవుడు (సత్యము) అంటే మూడు అక్షరాలు కాదు. మనం నిత్యజీవం పొంది, సర్వలోకులకు తండ్రియైన దేవుని చెంతకు చేర్చే సుళువైన మార్గం. ఆ మార్గాన్ని దైవచిత్తానుసారంగా ఎరుగుటయే వివేకం. వారికే దేవుడు ఆసన్నుడు.

**★ వివేకము కలిగి దేవుని వెదకువారు కలరేమో అని దేవుడు ఆకాశమునుండి చూచి నరులను పరిశీలించెను.**

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, వై.ఎల్. రవిరాజు, 9393121588, 9985656511

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

**CHRISTAVANAADU ON LINE A/C** Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.

**Head Office :** Flat No. 208, Ramya Residency Ambedkar Nagar, Arilova,
Visakhapatnam-530 040 Andhra Pradesh, India. **9490266640, 9346960601**
**Branches :** **MEDAK** (SADASIVPET) **HYDERABAD** (BHEL)
**SKLM** (CHILAKAPALEM JN.) & **EAST GODAVARI** (SAMALKOT JN.)
e-mail : christavanaadu1@yahoo.co.in / y_kanakaraju1@yahoo.co.in

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.

# దేవుడే మన దగ్గరకు..!



సేవకు సహకరిస్తే ఆశీర్వదించబడతారేగాని నశించిపోరన్నది లేఖనసత్యం. అయితే సహకారమేదైనా నిస్వార్థంగా ఉండాలి. అలా సహకరించే వారు నేడు క్రైస్తవుల్లోనూ, క్రైస్తవేతరుల్లోనూ ఎందర్నో మనం చూస్తున్నాం. వారు దినదినాభివృద్ధి చెందుట వింటున్నాం.. చూస్తున్నాం. నిస్వార్థంగా సహకరించేవారు చెడిపోయినట్లు చరిత్రలో కూడా లేదన్నదే అత్యధికుల భావన. గత దశాబ్దాలుగా కొందరైతే నిస్వార్థంగా

**నిస్వార్థసేవ 'దేవుని చెంతకు' దగ్గరమార్గం. మరో అడుగు ముందుకువేసి సువార్త చేస్తూ సహకరిస్తే దేవుని దగ్గరకు మనం వెళ్ళక్కర్లేదు. ఆయనే మన దగ్గరకు వస్తారు.**

సహకరించుటకు ఓ మినిస్ట్రీయో లేక ఓ సంస్థనో స్థాపించుట చూస్తున్నాం. ఆ ఆఫీసుల్లో పనిచేస్తున్నవారు, వారి కుటుంబీకులు కూడా అటువంటి మనోభావాలు కలిగుండాలి. లేకపోతే అనేక తప్పులు జరుగుట తథ్యం. తద్వారా అబాసుపాలౌతారు. ఇదీ మధ్యకాలంలో చూస్తున్నాం. సంస్థలోనైనా, కుటుంబాల్లోనైనా స్వార్థమనేది ఎప్పుడైతే ప్రారంభమైందో ఇక నిస్వార్థసేవకు తెర దించినట్లే. వారు సహకరించలేరు. సహకరించనివ్వరు. తద్వారా వచ్చేది అప్రతిష్టే. కాబట్టి తగుజాగ్రత్తలతో ప్రణాళికాపూర్వకంగా సేవన్నది చేస్తూ ముందుకుసాగాలి. ఇప్పుడీ విషయాన్ని ఎందుకు చర్చిస్తున్నానంటే... నిస్వార్థసేవ 'దేవుని చెంతకు' దగ్గరమార్గం. మరో అడుగు ముందుకువేసి సువార్త చేస్తూ సహకరిస్తే దేవుని దగ్గరకు మనం వెళ్ళక్కర్లేదు. ఆయనే మన దగ్గరకు వస్తారు. ఈ విషయం తెలియక కొందరు సేవంటూ తెలిసి కొన్ని, తెలియక కొన్ని తప్పులు చేస్తూ దేవునికి దూరమైపోతున్నారన్న అనేకుల వేదనే కారణం. అందుకే చర్చిస్తున్నా... మీరు దేవుని లేక దేశ సేవలో ఉంటే ఒకసారి ఆలోచించండి. *- వై.ఎల్. రవిరాజు*




**01 ఫిబ్రవరి**

- ❖ క్రీ.శ. 1835 లో సంవత్సరానికి మూడు వేల రూపాయలు తనకు కట్టే ఒప్పందం మీద సిక్కిం మహారాజు డార్జిలింగ్‌ను బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి ఇచ్చేశాడు. ఆ తర్వాత ఆ మొత్తాన్ని రూ. ఆరువేలకు పెంచారు. కానీ 1949లో ఇద్దరు బ్రిటిష్ అధికారులను సిక్కిం రాజోద్యోగులు బంధించడంతో సొమ్ము కట్టడం మానేసిన ఆంగ్లేయులు డార్జిలింగ్‌ను తమ సొంత జాగీరుగా ప్రకటించుకున్నారు.
- ❖ క్రీ.శ 1884లో ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లిష్ డిక్షనరీ మొదటి ఎడిషన్ విడుదలైంది.

**02 ఫిబ్రవరి**

- ❖ క్రీ.శ. 1880లో ఇండియానా (అమెరికా)లో తొలిసారిగా వీధుల్లో విద్యుద్దీపాలను ఏర్పాటు చేశారు.
- ❖ క్రీ.శ. 1989లో కాబూల్ నుంచి సోవియెట్ సేనలు వైదొలగడంతో తొమ్మిదేళ్ల ఆఫ్ఘన్ - రష్యా యుద్ధం ముగిసింది.

**04 ఫిబ్రవరి**

- ❖ క్రీ.శ. 1944లో రెండో ప్రపంచ యుద్ధం - బర్మా వద్ద భారత సైన్యంపై జపాన్ సైనికులు దాడులకు దిగారు.

**05 ఫిబ్రవరి**

- ❖ క్రీ.శ. 1961లో సండే టెలిగ్రాఫ్ పత్రిక మొదటి సంచిక వెలువడింది.

**08 ఫిబ్రవరి**

- ❖ క్రీ.శ. 1900లో ద హేగ్‌లో ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ కోర్టును స్థాపించారు.
- ❖ క్రీ.శ. 1974లో నాసా నిర్మించిన తాత్కాలిక అంతరిక్ష కేంద్రం స్కైలాబ్ 84 రోజుల గగన విహారం తర్వాత భూమికి తిరుగు ప్రయాణమైంది.

**09 ఫిబ్రవరి**

- ❖ క్రీ.శ. 1895లో విలియం జి. మోర్గాన్ 'వాలీబాల్' ఆటను కనుగొన్నాడు.

**10 ఫిబ్రవరి**

- ❖ క్రీ.శ. 1929లో జె.ఆర్.డి. టాటాకు పైలెట్ లైసెన్స్ లభించింది. ఆ లైసెన్స్ పొందిన మొదటి భారతీయుడాయన.

# నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం



పాస్టర్ కె. సుందర్ రాజు

## జాతీయ మైనార్టీ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా మైనారిటీలకు గల వివిధ పథకాలు

**1. ఎన్.ఎమ్.డి.ఎఫ్.సి మార్జిన్ మనీ పథకం**

| | |
|---|---|
| యూనిట్ విలువ - గరిష్ట పరిమితి | రూ. 1,00,000 వరకు |
| ఆదాయం అర్హత | సం.రూ 22,000వరకు |
| కార్పోరేషన్ మార్జిన్ మనీ | 10 శాతం |
| ఎన్.ఎమ్.డి.ఎఫ్.సి. మార్జిన్ మనీ | 25 శాతం |
| బ్యాంకు వాటా | 55 శాతం |
| లబ్దిదారుని వాటా | 10 శాతం |
| వడ్డీ రేటు | సం.కి 6.5 శాతం (ఎ.పి.ఎస్.ఎం.సి) మరియు 3 శాతం (ఎన్.ఎం.డి.ఎస్.పి) |
| చెల్లింపు కాలపరిమితి | 30 నెలలు |

**2. తత్కాల్ పథకము**

భర్తలు చనిపోయిన స్త్రీలకు, విడాకులివ్వబడిన స్త్రీలకు, వికలావగులకు, అత్యాచారాలకు బలి అయిన స్త్రీలకు, వారిని ప్రోత్సాహపరచి వారి జీవనోపాధులను సంపాదించుకోవడానికి ఋణ సహాయ మందించడానికి ఈ పథకం ప్రత్యేకంగా రూపొందించబడినది.

| | |
|---|---|
| యూనిట్ విలువు - గరిష్ట పరిమితి | రూ.10,000 వరకు |
| ఆదాయ అర్హత | సం.కు.రూ 11,000 వరకు |
| ఎన్.ఎమ్.డి.ఎఫ్.సి. మార్జిన్ మనీ | 95 శాతం |
| లబ్దిదారుని వాటా | 5 శాతం |
| వడ్డీ రేటు | సం.కి 6 శాతం |
| చెల్లింపు కాలపరిమితి | 30 నెలలు |

**3. ఆటోనగర్‌లలో వర్క్ షెడ్‌ల నిర్మాణం**

మైనారిటీ పౌరుల ఆటోనగర్‌లో ప్లాట్లు కలిగి వుండి వారికి వర్క్ షెడ్‌లు కట్టుకోవడానికి సహాయ మందించడానికి కార్పోరేషన్ ఈ క్రింది పథకం ప్రవేశపెట్టింది.

| | |
|---|---|
| యూనిట్ విలువ - గరిష్ట పరిమితి | రూ.50.000 వరకు |
| ఆదాయం అర్హత | సం.నకు రూ.11,000 వరకు |
| ఎన్.ఎమ్.డి.ఎఫ్.సి. మార్జిన్ మనీ | 90 శాతం |
| లబ్దిదారుని వాటా | 10 శాతం |
| వడ్డీ రేటు | సం.కి 9 శాతం |
| చెల్లింపు కాలపరిమాతి | 50 నెలలు |

మరిన్ని వివరాలున్న **'నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం'** పుస్తకం కావాలన్నా, పాస్టర్ సుందర్‌రాజుగారిని కలవాలన్నా....

**పాస్టర్ కె. సుందర్‌రాజు**
ఫౌండర్ & ప్రెసిడెంట్ : ఆల్ క్రిస్టియన్ రైట్స్,
స్వర్ణముఖి నగర్ (తెట్టు),
శ్రీకాళహస్తి - 517 644

**4. మహిళా క్రెడిట్ కార్డు (చిన్న ఋణాలకు ఫైనాన్స్)**

నిర్ధారించబడిన సంఘాలకు తక్కువ పెట్టుబడులతో, ఆదాయాన్ని కల్పించే కార్యకలాపాలపై చిన్న ఋణాలు మహిళా క్రెడిట్ కార్డు ద్వారా సమకూర్చడానికి ఈ పథకం ఉపయోగపడుతుంది.

క్రెడిట్ కార్డు రేటింగ్ ద్వారా ఎంపికయిన ఉత్తమ డోమ్వ సంఘాలకు రూ.50.000/- చొప్పున రుణసౌకర్యం కల్పించబడుతుంది. ఈ మొత్తంలో 90 శాతం అనగా రూ.45.000 కార్పోరేషన్ వాటా, సంఘం పొదుపు మొత్తం నుండి రూ.5.000/- సంఘ వాటా 10 శాతంగా ఇవ్వబడుతుంది. మొదటగా 1నుండి5 వరకు సభ్యులకు రూ. 10.000 చొప్పున రుణ మొత్తం (సంఘం పొదుపు మొత్తంలో వాటాతో సహ) 10 వాయిదాలలో తిరిగి చెల్లించే రీతిలో ఇవ్వబడుతుంది.

ఈ మొత్తలు వసూలు అయిన తరువాత తిరిగి రెండవ గ్రూపు అయిదు మంది సభ్యులకు ఇవ్వబడతాయి. ఇలాగే సంఘ సభ్యులందరికీ రుణాలు ఇవ్వబడేంత వరకు కొనసాగుతుంది.

ఈ పథకం క్రింద రుణం పొందడానికీ, అర్హులవడానికీ మైనారిటీ మహిళలు డోమ్వా సభ్యురాలుగా ఉండాలి. సంవత్సరాదాయం, దారిద్ర్యపు రేఖకు దిగువగా ఉన్న గ్రామీణ ప్రాంతాలలో రూ.11.000 వరకు, పట్టన ప్రాంతాలలో 24.000 వరకు ఉండాలి.

సభ్యులు రెండు నెలల మారిటోరియం (ఏమీ చెల్లించనక్కర లేదు) తరువాత సం.కు 10 నెలసరి వాయిదాలలో చెల్లింపు చేయాలి. సంఘం, కార్పోరేషన్‌కు సం.కు 8 శాతం వడ్డీ చెల్లించాలి. నిర్ణీత కాలంలో చెల్లించకపోతే .1.5 శాతం అదనముగా వడ్డీ చెల్లించాలి.

(మిగతా వచ్చే సంచికలో...)

**నీ 'లో' ఉన్న దేవరు?**

**దేవుడుంటే...** లోక సంబంధ స్థలాలు, పొలాలు, చరస్థిరాస్థులు, మరేవిధమైన ధన సంపాదనకై ప్రొద్దునలేచిన దగ్గర్నుంచి రాత్రి పండుకొనేవరకు వెంపర్లాడవు. నశించి'పోతున్న' ఆత్మల రక్షణకై నిరంతరం పరితపిస్తావు. అందుకవసరమైనవన్నీ దేవుడే నీకు సమకూరుస్తారు.అందుకెందర్నో దేవుడే లేపుతారు. *-బదర్ వైకెయార్*

**లోకోక్తులు :** ❖ ఇతరుల వల్ల మనకు కలిగే అసంతృప్తికంటే మనవల్ల మనకు కలిగే అసంతృప్తి ఎక్కువ.
❖ జీవితంలో ఒక చిన్న తప్పుని దిద్దుకోకపోతే జీవితాంతం అపనింద మోయవలసి వస్తుంది.

# 'పరిశుద్ధాత్మ' అంటే?

**మా** ప్రవక్త 'మొహమ్మద్' అని ముస్లిం బోధకులు బోధిస్తున్నారు. అది తప్పు. మొహమ్మద్‌ను 'పరిశుద్ధాత్మ'తో పోల్చుట తగదు. బైబిల్లో వ్రాయబడిన వాటిపై సరైన అవగాహన లేకపోవుటే వారలా బోధించుటకు కారణమని బైబిల్ పండితులు చెబుతున్నారు. అనేకమంది క్రైస్తవ బోధకులకే పరిశుద్ధాత్మ అంటే ఎవరో తెలియదనుట సత్యదూరం కాదు.ఇట్టివారి తప్పుడుబోధల వల్లే గలిబిలి ఏర్పడుతుంది. క్రైస్తవ బోధకులు ఎవరిష్టమొచ్చినట్లు వారు చెప్పక, తాము చెప్పినవి బైబిల్లోగల మిగతా లేఖనాలకు అనుకూలంగా ఉన్నవో లేవోనన్నది సరిచూసుకోవాలి. లేకుంటే సరిచేసుకోవాలి.

**ఇటువంటి అనేక ప్రశ్నలకు, సందేహాలకు లేఖనానుకూలమైన అనగా తిరిగి ప్రశ్నించలేని విధంగా సమాధానాలు ఇప్పటికెన్నో బ్రదర్ వైకెయార్ ఇచ్చారు... ఇస్తూనే ఉంటారు. చదవండి.. పరీక్షించండి.. వీలున్నంతమట్టుకు మరనేకులతో పంచుకోండి.**

## చాకిరేవు

-ఎడిటర్

## అడుక్కోవడమే పనిగా..!

- ❑ చర్చి కడుతున్నాం.. పదివేలు, ఐదువేలు ఇచ్చేవాళ్లు కావాలి!
- ❑ ప్రతి ఊర్లో ఉపవాస ప్రార్థన చేస్తాం!
- ❑ అందరూ బాధలతో రండి.. సంతోషంగా వెళ్తారు!
- ❑ మీకోసం మేం కన్నీళ్లతో ప్రార్థిస్తాం!
- ❑ మీరు సహకరించకపోతే ఈ టి.వి. పరిచర్య ఆగిపోతుంది.. కాబట్టి ధనమివ్వండి!
- ❑ విదేశీ దొరల సహాయం ఆగిపోయింది.. అందువల్ల అనాథ ఆశ్రమాలు నడపడం కష్టమౌతుంది. కాబట్టి మీ గుప్పిళ్లు విప్పండి.. దీవించబడండి!
- ❑ ప్రార్థనాతైలము, రుమాళ్లు అమ్ముతాం.. కొనుక్కోండి.. తద్వారా మీ రోగాలను కుదుర్చుకోండి!
- ❑ ప్రోగ్రాం స్పాన్సర్ చేయండి.. మీరు కోరుకున్నవన్నీ జరుగుతాయి.. ఆశీర్వదించబడతారు!
- ❑ మేము చేసే పరిచర్యలో పాలివారై దేవుని దీవెనలు మెండుగా పొందండి!

ఇవన్నీ అడుకోడానికి దరిద్రులు ఏర్పరచుకొంటున్న మార్గాలేయని విశ్వాసుల్లో చాలామంది తెల్సిపోయింది. కాని విశ్వాసులందరికీ తెలిసేదెన్నడో?! ఇట్టి దరిద్ర, దౌర్భాగ్య బోధకుల భరతం పట్టేదెన్నడో! ఆ రోజులిప్పుడే రావాలి. లేకుంటే కష్టార్జితం విశ్వాసులది.. ముష్టార్జితంతో షోకులు, దర్పాలు టి.వి. బోధకులది అన్నది మరెక్కువ గాకమానదు. విశ్వాసులెవరైనా వాక్యంలో బలపడాలి. ప్రార్థన చేయుటెలాగో ఎరగాలి. తద్వారా లోకాన ప్రకాశించాలి. అట్టి బోధలు చేయువారిని దేవుడే పోషింప సమర్థులు. అందుకు అపొస్తలుల చరిత్రే బైబిల్లో సాక్ష్యం. వారెవ్వరు ఆనాడు వీరిలా అడుక్కోలేదు. అడుక్కున్న ముష్టి సొమ్ముతో తమ పేరున, తమ కుటుంబీకులపేరున స్థలాలు, పొలాలు, వాహనాలు మొదలగు స్థిరచరాస్థులు కూర్చుకుంటున్నవారనేకులు! అట్టివారెందరో వారి ఆస్తులను అనుభవించక 'పోతున్నారు.' ఇప్పటికెన్నో సాక్ష్యాలు విన్నాం.. చూచాం. దేవుని పేరున మోసాలొద్దు. అది ముష్టెత్తుకొని ఆస్తులు పోగేసుకొంటున్న అందరి కుటుంబాలకు శాపాలనే తెస్తుంది. తద్వారా కుటుంబాలు విచ్ఛిన్నమై తుదకు నాశనమవుతాయంటున్నారు బైబిలుల్లో గల దేవుని మనసెరిగినవారు. జాగ్రత్త సుమా! ఎందరో స్వాములు, సన్యాసులు హైందవ ధర్మశాస్త్రోపదేశకులు టి.వి.ల్లో బోధించుట చూడగలుగుతున్నాం. వారెవ్వరూ వీరిలా అంత పంపండి, ఇంత పంపండి అని అడుక్కోవడం లేదు. బ్యాంకుల అకౌంట్ నెంబర్లు తెలియజేయుట లేదు. ఇలా ఇతరులు ఉంటున్నప్పుడు మనవారెందుకలా ఉండట్లేదన్నది విశ్వాసుల ప్రశ్న. దానికి జవాబు టి.వి.ల్లో బోధిస్తున్నవారే గాక క్రైస్తవ ఛానళ్లవారు ఏం చెబుతారో చూడాల్సిందే.

**లోకోక్తి :** ఏకాగ్రత మనిషి ఆలోచనలకి శక్తి నందించి, స్పష్టమైన కల్పనని చిగురింప జేస్తుంది.

**టిప్స్ :** ✻ కప్పు కొబ్బరి నూనెలో గుప్పెడు ఉసిరిక పొడిని వేసి బాగా మరిగించాలి. చల్లారాక వడకట్టి నిల్వ చేసి తరచూ తలకు రాస్తుంటే జుట్టు రాలే సమస్య నియంత్రణలో ఉంటుంది.



## బైబిల్ గురించి కొంత..!


- ➡ బైబిల్ అను మాట 'బిబ్లాస్' అను గ్రీకు పదం నుండి వచ్చినది.
- ➡ బైబిల్ గ్రంథాన్ని సుమారు '1600 సంవత్సరములు' వ్రాసి, సమకూర్చారు.
- ➡ బైబిల్ ను సుమారు '40 మంది గ్రంథకర్తలు' వ్రాసినట్లు అంచనా.
- ➡ బైబిల్‌ను హెబ్రి, అరామిక్, గ్రీకు అను భాషలలో వ్రాసిరి.
- ➡ బైబిల్‌ను పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనలుగా విభజింపబడింది.
- ➡ బైబిల్ గ్రంథం వ్రాసినవారు పరిశుద్ధాత్మ ప్రేరేపింపబడి వ్రాసిరి.
- ➡ పాత, క్రొత్త నిబంధనలు మొత్తము కలిపి 66 పుస్తకములు; 1,189 అధ్యాయములు; 31,173 వచనములు; 7,74,646 మాటలు; 35,76,480 అక్షరాలు కలవు.
- ➡ బైబిల్ మొత్తాన్ని అర్థమయ్యే విధముగా గట్టిగా చదివితే "70 గంటల 40 నిమిసాల్లో" పూర్తి చేయవచ్చున్నది ఓ అంచనా!
- ➡ బైబిల్‌ను దేవుడు చెప్పగా వ్రాసినవారిలో సైనికులు, గొర్రెల కాపరులు, వైద్యులు, వ్యవసాయదారులు, చేపలు పట్టుకొనువారు, పశువుల కాపరులు, రాజులు, సామాన్యులు ఉండిరి.



**➡ యేసుకు 'పరలోకం' యొక్క ప్రాముఖ్యత 'నరకం' యొక్క ఉగ్రత తెలుసు కాబట్టే పరలోకం గూర్చి 24 సార్లు నరకం గూర్చి 56 సార్లు సువార్తలలో మాట్లాడిరి.**

- ➡ బైబిల్ గ్రంథ మందు బహుగా వ్రాయబడిన పేర్లు దావీదు (1118 సార్లు), మోషే (740 సార్లు), అహరోను (339 సార్లు), అబ్రహాము (306 సార్లు), సొలొమోను (295 సార్లు).
- ➡ బైబిల్ గ్రంథమందు బహుగా వ్రాయబడిన స్త్రీ పేర్లు శారా (57 సార్లు), రాహేలు 47 సార్లు) లేయా (37 సార్లు), రిబ్కా )31 సార్లు), యెజెబెలు (23 సార్లు).
- ➡ బైబిల్ గ్రంథమందు పెద్ద అధ్యాయము కీర్తనలు 119, చిన్న అధ్యాయం కీర్తనలు 117, మధ్య అధ్యాయం కీర్తనలు 118. (దీనికి ముందు 594 అధ్యాయాలు, తరువాత 594 అధ్యాయాలు కలవు). విచిత్రమేమిటంటే ఈ అధ్యాయములను కలిపితే అనగా 594+593 = 1188 వస్తుంది. బైబిల్ గ్రంథమందు మధ్య వచనం కీర్తనలు 118:8 - ఈవచనం మనిషిపట్ల దేవునికి ఉన్న చిత్తాన్ని తెలియజేస్తుంది. **"మనుష్యులను నమ్ముకొనుట కంటే యెహోవాను ఆశ్రయించుట మేలు"**
- ➡ బైబిల్ గ్రంథమందు పెద్ద పుస్తకం 'కీర్తనలు'. చిన్న పుస్తకం '3 యోహాను పత్రిక'.
- ➡ పాత నిబంధనలో ధర్మశాస్త్రము - 5 పుస్తకములు (ఆదికాండము - ద్వితీయోపదేశకాండము) ఇశ్రాయేలు చరిత్ర - 12 పుస్తకాలు (యెహోషువ - ఎస్తేరు). పద్యము - 5 పుస్తకములు (యోబు - పరమగీతములు), ప్రవక్తల గ్రంథాలు - 17 పుస్తకములు (యెషయా - మలాకీ)

  క్రొత్త నిబంధనలో సువార్తలు - 4 పుస్తకములు (మత్తయి - యోహాను), సంఘచరిత్ర - 1 పుస్తకం (అపోస్తలుల కార్యములు), పత్రికలు - 21 పుస్తకములు (రోమా - యూదా), ప్రవచన గ్రంథము - 1 పుస్తకము (ప్రకటన గ్రంథము)
- ➡ పాతనిబంధన గ్రంథమందు ఎక్కువ భాగం 'హెబ్రి' భాషలో వ్రాయబడెను. దానిలో దానియేలు గ్రంథము (దానియేలు 2:4, 7:28), ఎజ్రా గ్రంథము (ఎజ్రా 4:7, 6:18 మరియు 7:12-26) అరామిక్ భాషలో వ్రాయబడింది.
- ➡ క్రొత్తనిబంధన మొత్తం గ్రీకు భాషలో వ్రాయబడింది.




**సేకరణ :** బ్రదర్. వై. వెంకటరెడ్డి (ప్రీచర్) చర్చ్ ఆఫ్ క్రైస్ట్, పొందూరు, శ్రీకాకుళం జిల్లా

**ప్రార్థన తైలం పేరు చెబుతూ స్వస్థతనిస్తాయంటూ నూనె డబ్బాలు, రుమాళ్లు అమ్మేవారు ధౌర్భాగ్యులు.. మోసగాళ్లు. ఆ మోసగాళ్ల బారిన పడొద్దని తెలియజేస్తున్నాం. దీని విషయమై బైబిల్లో ఏముందో తదుపరి వివరిస్తాం. మన మేలు కొరకు నూనెలు వాటి ఉపయోగాలు కొన్ని ఇచ్చాం.. తెలుసుకోండి.**

## నూనెలు వాటి ఉపయోగాలు

- **ఆలివ్ ఆయిల్**ని లిక్విడ్ గోల్డ్ అంటారు. ఆలివ్ పళ్ల నుంచి తాజాగా నూనెను తీసి, సరాసరి వాడవచ్చు. చెడు కొలెస్ట్రాల్‌ని బాగా తగ్గిస్తుంది. కొలోన్, స్తన,చర్మ కేన్సర్‌కి విరోధి. కేన్సర్, గుండె జబ్బుల వారికి ఉత్తమం. స్ట్రెచ్‌మార్క్స్‌ని తగ్గిస్తుంది. జుట్టు రాలకుండా ఆపుతుంది.
- **ఆవనూనె** చలికాలంలో మాలిష్‌కి ఉత్తమం. తలపై మాలిష్ చేస్తే జుట్టు రాలదు. జీర్ణశక్తిని వృద్ధి చేస్తుంది. జలుబు, దగ్గుకి ఉత్తమం.
- **బాదంనూనె** విటమిన్ ఇ,డిల్తో శరీరానికి పుష్టిని కలిగిస్తుంది.
- **ఖర్జూరపు నూనె** ఇలెయస్ గినినసుయస్ అనే చెట్టు ఫలాల నుంచి దీన్ని తీస్తారు. దీన్ని ఆఫ్రికన్ ఆయిల్ పామ్ ట్రీ అంటారు. రుచి, రంగు లేని ఈ నూనె చర్మానికి, కీళ్లకి, ఎముకలకి పుష్టిని ఇస్తుంది.

# యేసే తండ్రియైన దేవుడు!

### ఇదో రకం దుర్బోధ!

**యే**సుని తండ్రీ అని సంభోదిస్తున్న ధుర్బోధకులున్నారు. యేసు దేవుని కుమారుడని బైబిలు బయల్పరుస్తుంటే దాన్ని గ్రహించరు. యేసుని తండ్రంటూ బోధిస్తున్నవారే మరలా ప్రార్థనలో మాత్రం 'యేసుక్రీస్తు' నామంలో వేడుకుంటున్నాము తండ్రీ అంటూ ప్రార్థిస్తారు. యేసుక్రీస్తు తండ్రైతే, యేసు (తండ్రి) నామంలో తండ్రినే అడుగుట ఎంత హాస్యాస్పదం! ఎవరైనా కనకరాజు పేరున కనకరాజునే అడుగుతారా? లేక కనకరాజు కుమారుడైన రవిరాజు పేరున కనకరాజుని అడుగుతారా? ఆ మాత్రం విచక్షణా జ్ఞానం కూడా అట్టి వారికి లేకుండుట కడుశోచనీయం. ఈ విషయాన్ని వారెంత వేగంగా గుర్తిస్తే వారికంత మంచిది. దీన్ని సహింపక తండ్రీ, యేసు ఒక్కరేనని బోధించడానికి తెగిస్తారేమో! 'త్రియేక నామం' 'త్రిత్వం' అన్న పదాలు, అట్టి వచనాలు బైబిల్లో లేవు. అలా ఉన్నాయనిపించే వచనాలు వారికి మాత్రమే కన్పిస్తే వారు భ్రమపరచు ఆత్మకు దాసులే! ఇది బైబిలు లేఖనాల్లో పట్టున్న మాబోటివారి వివరణ. ఇది తప్పనిపిస్తే 'క్రైస్తవనాడు' విశాఖ కార్యాలయానికి వాక్య వివరణలతో వ్రాయండి. ఉచితంగా ప్రచురిస్తాం.. దాన్ని బట్టి మరింత లోతుగా వాక్యానుసారంగా వివరిస్తాం. - **బ్రదర్ వైకెయార్**

# పరుగిడువేగమె - ప్రభువు వచ్చువేళాయె



**సహోదరి వివేకవతి. జో** విజయనగరం


కొమ్మలనడుమ రెమ్మలమీది కోకిలమ్మనడిగా
ఎవరు నేర్పారమ్మ నీకు? ఇంత వీనుల విందైన సుస్వర గానం?
నిన్ను, నన్ను సృజియించిన నిత్యనివాసి యెహోవ దేవుడేను సుమ్మ.
విరజాజులనడిగా సిరిమల్లెలనడిగా
ఎవరు చెప్పారమ్మ మీకు? ఇంత సుగంధపరిమళాలు వెదజల్లమని?
నిన్ను,నన్ను సృజియించిన అతిసుందరుడు ఆత్మరూపి యెహోవ దేవుడేనమ్మ.
చుక్కలనడిగా, చుక్కలనడుమ జాబిల్లినడిగా.
ఎవరునింపారమ్మ? ఈ జిలుగు వెలుగుల కాంతి రవముతోమిమ్ము?
నిన్ను,నన్ను సృజియించిన అపరతేజోమయుడు నీతి భాస్కరుడు యెహోవ దేవుడేనుసుమ్మ
హరిణమునడిగా, నాట్యమయూదమునడిగా
ఎవరిచ్చారమ్మమీకు? ఇంత సౌదర్యములూ చక్కదనాల సొగసులు?
నిన్ను, నన్ను సృజించిన-మహిమాప్రభావములతో అలరారు ఆదిదేవుడేహోవా సుమ్మా
కొమ్మకొసనున్న జుంటితేనె పట్టునడిగా
ఎక్కడిదమ్మనీకు? ఇంత కమ్మదనాల తీయందనాలు?
నిన్ను,నన్ను సృజియించిన, పరలోక జీవవృక్ష ఫలదాత యెమోవా దేవుడే నమ్మా.
గూడబాతునడిగా, గువ్వనడిగా
ఎవరు నేర్పారమ్మమీకు? ఈ బుడిబుడి నడకల వడివడి అడుగులు?
నిన్ను,నన్ను కంటిపాపలా కాపాడు కమనీయ సృష్టికర్త యెహోవ దేవుడేను సుమ్మా.
ఇంతరరుణీయత తన సృష్టీకీయంగ
తన ఊపిరిజేసి, స్వరూపమిచ్చి మానవాళిని బ్రోచి
తన్ను అంగీకరించిన వారికి, నిశ్చయముగ జీవకిరీటమొసగి.
పసిడి సౌదాలనడుమ, ప్రభువే ప్రకాశించు దీపకాంతులనడుమ
స్థలముసిద్ధపరిచేయ వెడలే తండ్రికడకు
ఇది ఎంత నమ్మదగిన సత్యవార్త!
లెమ్ముసోదరా లెమ్ము బాగుసేయకపరుగిడు



# తెలుసుకుందాం!


★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

సముద్రం అడుగుభాగంకంటే చంద్రుడి ఉపరితలం గురించి శాస్త్రవేత్తలకు ఎక్కువ సమాచారం తెలుసు.



నీలి తిమింగలం తన తోకపై నిటారుగా నిలబడగలిగితే పదంతస్తుల భవనమంత ఎత్తు ఉంటుంది.

- ❖ నిద్రలో కలలు కనేటప్పుడు శరీరాన్ని కదిలించలేం.
- ❖ లాస్‌ఏంజెలస్ జనాభా కన్నా అక్కడి వాహనాల సంఖ్య ఎక్కువ.
- ❖ అంటార్కిటికా మినహా భూమ్మీది అన్ని ఖండాల్లో మొక్కజొన్న పండుతుంది.
- ❖ వజ్రాల్లో ఆకుపచ్చ రంగుది అత్యంత అరుదు.
- ❖ టైటానిక్ ఓడ నిర్మాణానికి అయిన ఖర్చు 32 కోట్ల రూపాయలు. టైటానికి సినిమా నిర్మించడానికి వెచ్చించిన సొమ్ము దాదాపు రూ. 924 కోట్లు.
- ❖ బంగ్లాదేశ్ జాతీయ ఫలం... పనసపండు.



ప్రపంచవ్యాప్తంగా చూస్తే మిగతా అన్ని రోజులకన్నా మదర్స్‌డే సందర్భంగా ఎక్కువ గ్రీటింగ్ కార్డులు అమ్ముడవుతాయట.

- ❖ బొద్దింక 15 నిమిషాల పాటు నీటిలో మునిగిపోయి ఉన్నా చనిపోదు.
- ❖ న్యూయార్క్ నగరాన్ని 'బిగ్ ఆపిల్' అని పిలుస్తుంటారు.
- ❖ స్వచ్ఛమైన తేనె ఎప్పటికీ పాడవదు.
- ❖ బబుల్‌గమ్ నములుతున్నప్పుడు మన గుండె కొట్టుకునే వేగం మామూలు కంటే కాస్త పెరుగుతుంది.
- ❖ ఒక మనిషి శరీరంపై సగటున 1,50,000 వెంట్రుకలు ఉంటాయి.
- ❖ ఒక పెన్సిల్‌తో 50 వేల పదాలు రాయొచ్చు.
- ❖ గోల్డ్‌ఫిష్‌ని కొన్ని గంటలపాటు చీకట్లో వదిలేస్తే బూడిద రంగులోకి మారిపోతుంది.
- ❖ సముద్రం నీటిని తెచ్చి మీ ఫ్రిజ్‌లో పెట్టి గడ్డకట్టించండి. ఆ గడ్డలను కరిగిస్తే వచ్చే నీరు ఉప్పగా కాకుండా మామూలుగా ఉంటుంది.
- ❖ భూ గర్భంలోకి తవ్వుకుంటూపోతే ఒక్కొక్క కిలోమీటర్‌కే 20 డిగ్రీల సెల్సియస్ మేర ఉష్ణోగ్రత పెరుగుతుంది. భూమి కేంద్రభాగంలో 3,870 సెల్సియస్ వేడి ఉంటుందని అంచనా.
- ❖ పసిఫిక్ దీవుల్లో ఉండే భారీపీతలకు కొబ్బరి అంటే చాలా ఇష్టం. ఇవి కొబ్బరిచెట్లెక్కి తొడిమల్ని కొరికి కాయలు కిందపడేలా చేస్తాయి. అందుకే వీటిని 'దొంగ పీతలు' అని పిలుస్తారు.
- ❖ జీవితాంతం మనం జుత్తు కత్తిరించకుండా ఉంటే దాదాపు 30 అడుగుల పొడవు పెరుగుతుంది.



# టిప్స్

- పచ్చిమిర్చిని కోశాక పంచదార కలిపిన చల్లటి నీళ్లతో చేతుల్ని కడిగితే మంటగా ఉండదు.
- ఆకుకూరల్ని వండేటప్పుడు చిటికెడు పంచదార కలిపితే కూర సహజరంగును కోల్పోదు.
- బంగాళాదుంప ముక్కల్ని ఉప్పు నీళ్లలో అరగంట నానబెట్టి వేయిస్తే ముక్కలు రుచిగా ఉంటాయి.
- వంటగదిలో చీమలు బారులు తీరాయా? అయితే అవి ఉన్న చోట నిమ్మరసం చల్లండి.
- పాలలో మీగడ ఎక్కువగా రావాలంటే కాయడానికి ముందు పాలగిన్నెను చల్లని నీటితో ఉంచండి.
- కప్పు అడుగు భాగంలో టీ మరకలు ఎండిపోతే... కాస్త ఉప్పు చల్లి నీళ్లుపోసి నానబెడితే అవి సులువుగా వదిలిపోతాయి.
- కోసిన ఉల్లిపాయలు సగమే వాడినప్పుడు పాడవటం, పడేయటం జరుగుతోందా? అయితే వాడగా మిగిలిన దానికి కాస్త వెన్నరాసి చూడండి. తాజాగా ఉంటుంది.
- ప్లాస్టిక్ బకెట్లలో కొద్గిఆ బ్లీచింగ్ పౌడర్, రాళ్ల ఉప్పు వేసి రుద్దితే అవి కొత్తవాటిలా కనిపిస్తాయి.
- కోడిగుడ్డు పెంకులను కిటికీలు, వెంటిలేటర్ల వద్ద పెడితే క్రిమికీటకాలు చేరవు.
- లెదర్ బ్యాగులను టూత్‌పేస్టుతో రుద్ది పదినిమిషాలయ్యాక పొడివస్త్రంతో తుడిస్తే దుమ్ము, మురికి వదిలి శుభ్రపడతాయి.
- ఉప్పు నీళ్లలో నాలుగు చుక్కల వెనిగర్ వేసి అందులో దూదిని ముంచి బూట్లను తుడిస్తే కొత్తవాటిలా కనిపిస్తాయి.
- వర్షాకాలంలో నేల తేమగా ఉండి, ఈగలు ముసురుకొని ఇబ్బందిగా ఉంటుంది. ఆ పరిస్థితి దూరం కావాలంటే కొన్ని పుదీనా ఆకుల్ని తీసుకుని గది మూలల్లో ఉంచండి. ఈగల బాధ తప్పుతుంది.

# అజ్ఞాత రచయిత(త్రు)లు!

ఈ మధ్యకాలంలో అనేకుల తప్పుల్ని విమర్శిస్తూ పుస్తకాలు రాస్తున్నవారు తయారయ్యారు. 'మా రాతలు మీకు కావాలేగాని మా పేర్లతో మీకేం పని' అని వారు ఆయా పుస్తకాల్లో రాస్తున్నారు. ఇది చాలా తప్పు పద్దతి. దేవుని గూర్చి బైబిల్లో రాసిన వారిని గూర్చి మనకు తెలుసు. బైబిల్ వ్రాసినవారు ఈ అజ్ఞాత రచయితలకు మల్లే రహస్యంగా లేరు. వీరిలా మా పేర్లతో మీకేం పని అని వారనలేదు. తాము రాసిన పుస్తకాల్లో తమ పేర్లనే బహిర్గతం చేసుకొనే సత్తాలేని పిరికివాళ్లే వీరు.పిరికి వాళ్లు దేవునికి అక్కర్లేదు. వారి పేర్లు బయట పెట్టుకోవట్లేదంటే వారి జీవితాలు దేవునిలో సరిగా లేవేమోనని అనుమానం అనేకమంది కాపర్లు వ్యక్తపరుస్తున్నారు. దీనిపై అట్టి అజ్ఞాత రచయితలు ఎలా స్పందిస్తారో చూడాల్సిందే. బయటకొస్తారో లేక దొంగల్లా చీకట్లోనే ఉండిపోతారో.

**నీ 'లో' ఉన్న దెవరు?**

**దేవుడుంటే...** నీవు చేస్తున్న, చేయనున్న ప్రతి దైవచిత్తానుసార కార్యక్రమానికి దైవ ప్రేరేపణతో అనేకుల నుంచి సహాయం వస్తుంది. అడిగి తీసుకుంటావు. అడుక్కోవడానికి, అడిగి తీసుకోవడానికి గల వ్యత్యాసాన్ని నీవు సులువుగానే గ్రహించగలవు. -బ్రదర్ వైకెయార్

# మాకప్పనంగా వస్తేనే... మీకిస్తాం!

వీరి ముక్కూమొఖం ఎరుగని విదేశీయులు వీరు పంపిన కాగితపు లెక్కలను చూచి, నమ్మి వీరికి కోట్లరూపాయలివ్వాలట! అపుడు ఇక్కడ సువార్తసేవ చేస్తున్న వారికిస్తారట!! ఇదోరకం ముష్టివాళ్ల దారిద్ర్యపు ఆలోచన. వస్తే ఇచ్చేవారిగా గాక... ఉన్నదాంట్లోనే సేవకు సహకరించాలన్నదే దేవునికిష్టమంటున్నారు బైబిల్లో పట్టున్నవారు. తమకున్నదే ఇవ్వలేనివారికి అప్పనంగా వస్తే మాత్రం ఎలా ఇవ్వబుద్దేస్తుందనీ ప్రశ్నిస్తున్నారు. వారు క్రైస్తవులే కారనీ అంటున్నారు. వారిని దౌర్భాగ్యులుగా గుర్తించాలనీ విన్నవిస్తున్నారు. నిజమే కదా! లేమిలో కూడా రెండు కాసులు కానుకపెట్టెలో వేసిన విధవరాలును ప్రభువేవిధంగా ఘనపర్చారోనన్నదానికి బైబిలే సాక్ష్యం. మీరేమంటారు? **-బ్రదర్ వై. కనకరాజు**




**● యేసు కథ ● దావీదు కథ ● తప్పిపోయిన కుమారుని కథ ● బైబిల్ కథలు**

ఇవి మచ్చుకు కొన్నిమాత్రమే. ఇవి కథలా? కథల్లా చెప్పేవారందరూ బుద్ధిహీనులు. బైబిల్లో గల యథార్థాలను, చరిత్రను, వాటిని నిరూపించుటకు తగు ఆధారాలను దేవుడు లోకాన ఉంచారు. ఆ దేవున్నే బోధిస్తున్నామంటున్న అనేకులు బైబిల్లో వ్రాయబడిన వాటిని కథలుగా చెప్పుట అన్యాయం. కథల్లా చెప్పుటేగాక పుస్తకముద్రణలు కూడా చేయుట ఘోరాతిఘోరం. ఇవే కాకుండా వారికి తోచిన కథలను, బైబిల్లో గల యథార్థాలను కలిపి బోధిస్తూ విశ్వాసులను తప్పుత్రోవ పట్టిస్తున్నారు. విశ్వాసులను వాక్యంలో బలపర్చుటకు బదులు కల్పనాకథలను చెప్పుటకు మొగ్గుచూపుతున్నారని, కలిపిచెరిపెడు అనేకులవలే ఉండొద్దన్న దేవుని వాక్యాన్ని పెడచెవినపెడుతూ అతిక్రమిస్తున్నారని క్రైస్తవపండితుల వాదన.. ఆవేదన. యేసుక్రీస్తు తన బోధల్లో ఉపమానాలు చెప్పారు కదా అందుకే మేమూ చెప్తున్నామని వితండవాదానికి దిగుతూ తప్పించుకొనుటకు సంకోచించరు. ఇటువంటివారికి యేసుక్రీస్తు చెప్పినవి ఉపమానాలని, కథలు కావని తెలియదా? తెలిసినా 'లైట్'గా తీసుకుంటున్నారా? ఒకవేళ 'లైట్'గా తీసుకుంటే వారి 'లైట్' (దీపం) ఎక్కువకాలం వెలగదని తెలుసుకోవాలి. యేసుక్రీస్తు చెప్పిన ఉపమానాలన్నీ యథార్థాలు. కల్పిత కథలు చెప్పుటకు పబ్బంగడుపుకొనే ఎందరో నేటి బోధకులవంటివారు కారు. ఆయన నిత్యజీవానికి మనల్ని చేర్చే నిజాలను చెప్పిన ఒకే ఒక బోధకులని ఎరగండి. ఆయన బోధలకు నాడు అనేకులు మారారు. మారుతూనే ఉన్నారు. యేసుక్రీస్తు చేసిన బోధలకు కల్పిత కథలను జోడించి చెప్పుట హేయం. అట్టివారు మారుట దేవునికిష్టం. మారకపోతే వారికే నష్టం. *-బ్రదర్ వై.ఎల్. రవిరాజు*

**తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు దేవుళ్లే! అలాగని చెప్పి వారు ముగ్గురు దేవుళ్లు కారు!! వారు ఒక్కరే!!!**

**ఇదీ అనేకుల భ్రష్ట వివరణలు.. జవాబులు.**

**ఇంతకూ దేవుళ్లు ఎందరు? ఒక్కరా? ఇద్దరా? లేక ముగ్గురా?** *వివరణ త్వరలో...*

# 'క్రీస్తు సంఘము' అన్న పేరుంటే చాలా?




ఆ పేరే వారిని పరలోకం చేరుస్తుందా? దొరల సొమ్ములపై ఆధారపడని క్రీస్తుసంఘ డైరెక్టర్లున్నారా? క్రీస్తు చేయమన్న పరిచర్యలే వారు చేస్తున్నారా? వారిలో వారికే ఒకరంటే ఒకరికి గిట్టని స్థితి లేదా? పరలోకానికి మేమే వెళ్తాం వేరెవ్వరూ వెళ్లరని నిస్సందేహంగా ప్రకటించుకునే వీరిలోనే ఇన్ని విభేధాలా? ఈ విబేధాల్తోనే వీరు పరలోక ప్రవేశం చేసేస్తారా? విదేశీయుల్ని పొగడుతూ, వారి రచనల్ని తర్జుమా చేస్తూ, అవి ఇక్కడ వారికెంతో అవసరం అన్నట్లు దొరలను భ్రమపరుస్తూ పబ్బం గొడుపుకునే క్రీస్తు సంఘ నాయకుల్లేరా? ఇత్యాది ప్రశ్నలెన్నో వీరిపై మిగతా క్రైస్తవుల్లో పెద్ద దుమారాన్నే లేపుతున్నాయి. వాటికి జవాబివ్వలేని స్థితిలో వీరుంటూ, క్రీస్తు సంఘాలు తప్ప మిగతా డినామినేషన్ల వారందరూ నరకానికి వెళ్తారని వారు చెప్పుట ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్న వారెందరో గలరు. ఇవి 'క్రైస్తవనాడు' దృష్టికొచ్చిన వాటిలో కొన్ని మాత్రమే. వీటిపై వివరణను మమ్మెందరో కోరారు. తప్పక వివరిస్తాం. చదవండి.. చదివించండి.. అనేకులతో పంచుకోండి! *- ఎడిటర్*

# వీరి రచనలు... ఇతరులు వాడుకోరాదా?

క్రైస్తవసాహిత్యంలో కొందరి పుస్తకాల్లో 'ఈ పుస్తకంలోని ఏభాగమైనా రచయిత అనుమతి లేకుండా ఇతరులు వాడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం' అని ఉంటుంది. ఇంతకూ ఆయా రచయితలు వ్రాసింది దేవుని కోసమా? లేక క్రైస్తవేతరులు వ్రాసిన నవలలు కథల్లాంటి వ్యాపారాత్మక ధోరణిని కనపరచేవా? దేవుని కోసమైతే మనం వ్రాసినవి, చెప్పినవి బైబిలు ప్రకారంగా ఉంటే.. అనేకులు వాటిని తమకున్న మార్గాలద్వారా ఇతరులకు చేరవేయుట ఎంతోమేలు కదా! దాన్ని వద్దన్న వారు ఏ కోవకు చెందుతారు? వారు వ్యాపారస్తులే కదా? అంటున్న వారెందరోగలరు! దేవుని కోసం వ్రాసిన వారే దాన్ని ఇతరులకు మరింత చేరువయ్యేందుకు అవకాశమివ్వకపోవుట కడుశోచనీయం. దేవుడే అలా అనుకుంటే.. బైబిలు రచయిత ఆనాడే అలా అనుకుంటే మనకు బైబిలెక్కడిది! దేవుని తెలిపే రచనలు ఆనాడే మరుగున పడేవిగా! కొందరు వ్రాసిన పుస్తకాల్లో ముందర పేజీల్లో ఉన్న మాటలను బట్టి అనేకుల్లో చర్చలు.. ఆ చర్చల సారాంశమే ఇది.

'క్రైస్తవనాడు'లో నేను, నా కుటుంబీకులు దేవునికోసం వ్రాసిన వాటి విషయంలో అట్టి ఆంక్షలు లేవు. ఈ విషయంలో మమ్మల్ని అభినందించే వారందరికి కృతజ్ఞతలు చెబుతున్నాం. దేవుని కోసం వ్రాసినవి మనద్వారానే కాకుండా సాధ్యమైనంత మట్టుకు అనేకుల ద్వారా అందరికీ చేరాలన్నదే 'క్రైస్తవనాడు' ఆశ. అందుకే మేమట్టి ఆంక్షలు విధించలేదు. దేవుని వాక్య వివరణ విస్తరణపై మాకున్న మక్కువకు నిదర్శనే ఇది.

**-ప్రేమతో బ్రదర్ వై. కనకరాజు**

## యంగ్ హోలీ టీం (రాజమండ్రి) డా.జాన్ వెస్లీ ఇష్టానుసార బోధ?



● చరిత్ర గ్రహింపక బోధిస్తున్నారా? ● థెస్సలోనికె అంటే ఓ స్త్రీ పేరా? ● పౌలు తొలి ఉత్తరం ఆమెకే వ్రాసారా? ● ఈమె అలగ్జాండర్ ది గ్రేట్ కి కజిన్ సిస్టరా? ● వాక్యం చెబుతున్నప్పుడు భాష, పలుకు అదోరకంగా ఉంటుందెందుకో? ● మామూలు సమయంలో కూడా అందరితో మాట్లాడేటప్పుడు ఆయన భాష అలాగే ఉంటుందా?

పైన మీరు చదివినవన్నీ ఆ ప్రసంగాన్ని 'రక్షణ టివి' లో చూచిన అనేకమంది 'క్రైస్తవనాడు' దృష్టికి తెచ్చినవి. 'క్రైస్తవనాడు' కూడా దాన్ని గమనించింది.

*వివరణ మార్చి సంచికలో...*

# టివీల్లోనూ, బహిరంగ సభల్లోనూ బోధిస్తున్న వారికో మాట!

**త**ప్పుడు బోధలు, ఇష్టానుసార బోధలతో క్రైస్తవులను గలిబిలి చేస్తున్నవారెవరిని విడిచిపెట్టం. బైబిల్లో వ్రాయబడిన వాటి ప్రకారం వారి బోధలను ఖండిస్తాం. నిజమేంటో తెలియజేస్తాం. టి.వి.ల్లో కనబడే అనేకమంది బోధించేవాటిని గ్రుడ్డిగా నమ్మే అమాయకులైనవారున్నారు. ఆ బోధల మాయలోపడి తమ కష్టార్జితాన్ని వారికిస్తున్నవారూ ఉన్నారు. అవి అనేకచోట్ల ఆయా బోధకులకు ఆస్తులుగా మారుతున్నాయేగాని ప్రభువు పరిచర్యకు ఉపయోగపడక దుర్వినియోగం అవుతున్న సంఘటనలు చూస్తున్నాం.. వింటున్నాం. ఈ జాడ్యం బహిరంగ సభల్లో బోధిస్తున్న వారనేకుల్లోనూ కన్పడుతుంది. వారినీ విడిచిపెట్టం. తప్పుడు బోధలు నరకానికి మార్గాలని బైబిలు చెబుతుంది. ఆ నరకాగ్ని నుండి కొందరినైనా రక్షించాలన్న మా తాపత్రయానికి నిదర్శనమే ఇది. రాష్ట్రవ్యాప్తంగానున్న అనేకమంది వాక్యాసక్తిపరుల ఆవేదన కూడాను.

*- బ్రదర్ వైకెయార్*

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు యేసు, క్రీస్తా?

ఒకసారి ఒక దగ్గర యేసు క్రీస్తు బోధ చేస్తున్నాడు. రకరకాల జనం గుమిగూడారు. అప్పటి వరకూ యూదులు చేస్తున్న కొన్ని ఆచారాలను ఖండించాడు. వింటున్న వాళ్లలో కొందరికి విస్మయం కలిగింది. మనవాళ్ళు చంపాలని ప్రయత్నిస్తున్నది ఈ యేసునేకదా? ఇంత బహిరంగంగా యూదాచారాలను విమర్శిస్తున్నా - ఆయన్ని ఒక్క మాట కూడా తప్పుపట్టడం లేదేంటి? మన మతాధికారులు ఈయన్ని క్రీస్తు అని అంగీకరిస్తున్నారో ఏంటో? కాని క్రీస్తు ఎక్కడి నుంచి వస్తాడో, ఎలా వస్తాడో ఎవరికీ తెలియదుగదా. మరి ఈ యేసు వచ్చింది ఎక్కడి నుండో మనందరికి తెలుసుగదా? ఇతని కుటుంబం మన మధ్యలోనే వున్నారు గదా?

వాళ్ల గుసగుసలు రుసరుసలు యేసుకు తెలిసిపోయాయి. బిగ్గరగా అన్నాడు : "ఔను, నేనెవరినో మీకు తెలుసు. తెలియంది మాత్రం, నేను స్వతహాగా రాలేదని, నన్ను దేవుడు పంపించాడని, ఆయన దగ్గర నుండి వచ్చాను గనుక నాకు తెలుసు దాని అర్ధం : అసలైన దేవుడిని వదిలేసి, మీ పితరులు ఏర్పాటు చేసిన ఆచార వ్యవహారాలను పట్టుకు వ్రేలాడుతున్న మీకు, నేను ఈ లోకానికి ఎందుకు వచ్చానో, ఎలా వచ్చానో, నేను యేసును మాత్రమే కాదు. క్రీస్తును అని తెలియదు.

ఇది బైబిలులోని కొత్త నిబంధన అనే విభాగంలో యోహాను అనే మహానుభావుడు వ్రాసిన "సువార్త" అనే భాగంలో వుంది. యేసు వేరు, క్రీస్తు వేరూనా? ఏ ఆచారాలను ఆయన విమర్శించాడు? ఎందుకు ఆనాటి మతాధికారులు ఆయన్ని చివరకు సిలువ వేసి మరీ చంపేశారు. ఆయన మళ్లీ ఎలా బ్రతికాడు?

ఈ వివరాలన్నీ కూలంకషంగా ఉన్న కొత్త నిబంధన గ్రంథాన్ని చదవండి. ఒక పోస్టు కార్డు మీద వ్రాస్తే ఉచితంగా పొందవచ్చు. అప్పుడు ప్రపంచంలో ఎక్కువమంది ఆయన్ని దేవుడుగా ఎందుకు కొలుస్తున్నారో తెలుస్తుంది. తెలుసుకోవడంలో తప్పులేదుగా.

**నిరీక్షణ**

ఇదీ అడ్రసు
పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,
విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## రెవ.డా. రంగరాజు ప్రసంగీకులుగా

# క్రైస్తవ ఆధ్యాత్మిక చైతన్య మహా సభలు

<u>**జనవరి 29, విశాఖపట్నం :**</u> స్థానిక గురజాడ కళాక్షేత్రంలో రెవ.డా. రంగరాజు, అనంతపురం ముఖ్య ప్రసంగీకులుగా సభలు జరిగాయి. స్థానిక నాయకులు రెవ. రాజబాబు, పాస్టర్ పరమానందం తదితరులు హాజరైనవారిలో ఉన్నారు. విశ్వాసులను ఆకట్టుకొనే విధంగా, నొప్పించీ తానొవ్వక అన్న చందాన ఆయన బోధలు సాగాయి. ఆయన వేషభాషలతో విశ్వాసులను ఆకట్టుకొన్నారనే అత్యధికులు భావించారు. బైబిల్లో లోతైన విషయాలను భాగానే చర్చించారని కొందరు అభిప్రాయపడ్డారు.



రెవ.డా. రంగరాజు



రెవ. రాజబాబు




పాస్టర్ పరమానందం



## రెవ.పురుషోత్తము చౌధరిని విశాఖవాసులకు సజీవంగా చూపిన నాటకం

ఫిబ్రవరి 3, విశాఖపట్నం : స్థానిక కళాభారతి ఆడిటోరియంలో రెవ. పురుషోత్తము చౌధరి జీవితాన్ని నాటకంగా ప్రదర్శించారు. నటీనటులందరూ నాటి దినాలను, అప్పటి పరిస్థితులను ప్రత్యక్షంగా చూసే భాగ్యాన్ని కల్గించారు. రెవ. పురుషోత్తము చౌధరి మరియు ఆయన సమకాలీనులు ఇలానే ఉండేవారన్నవిధంగా తమ సహజ నటనను కన్పర్చారు. ఇట్టి అవకాశాన్ని కల్పించిన డా.ఎన్. జయకుమార్‌రావు, రెవ. కుమార్‌దాసు తదితరులను నాటకం చూసేందుకు వచ్చినవారు కొనియాడారు. ఈ నాటకం తమనెంతో ఆశ్చర్యానందాలకు గురిచేసిందన్నారు. నాటి సేవతో పోల్చుకుంటే నేటి దినాల్లో సేవచేయుట ఎంత సుళువో కదాయని చర్చించుకున్నారు. నేటి నామకార్ధ సేవకులకు ఈ నాటకం ఓ కనువిప్పు కావాలన్నారు. రాబోవు రోజుల్లోనూ ఇటువంటి కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా మరెక్కువ జరగాలన్న ఆశాభావాన్ని వ్యక్తపర్చారు.







*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, Flat No. 208,Ramya Residency, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9490266640,9346960601. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20*

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు
RNI APTEL /2006/17980 Postal Regd.No. VSP-142/2012-2014

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly, REGD. NEWS PAPER

Head Office : FLAT NO. 208, RAMYA RESIDENCY AMBEDKAR NAGAR, ARILOVA, VISAKHAPATNAM-530 040 ANDHRA PRADESH, INDIA. 9490266640, 9346960601.

Published from VISAKHAPATNAM సంపుటి : 6 సంచిక : 10 ఎడిటర్ : వై.కనకరాజు 2012 ఫిబ్రవరి 16-29 పేజీలు : 8 ₹ : 5

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును ★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




తన నడవడికలో, మాటల్లో, చేతల్లో, సత్యము లేనివారే సద్విమర్శలకు భయపడతారు.
(దేవుడు - దయ్యాలు పుస్తకంలో)
- డా. ఎన్. జయకుమార్ రావు
కవి, రచయిత, సంపాదకులు, సమాజసేవకులు. విశాఖపట్నం



సాయం చేసేవాన్ని వెతుక్కుంటూ వెళ్లైనా కృతజ్ఞత చెప్పాలమ్మా, అదీ సంస్కారమంటే!
- సాక్షి రంగారావు,
(మరణమృదంగం చిత్రంలో)



లేనివాటిని గూర్చి చింతింపనివాడు, ఉన్నవాటినిబట్టి అతిశయింపనివాడే గొప్పవాడు
- బ్రదర్ వై. కనకరాజు
విశాఖపట్నం





దైవ సృష్టిలో మనుషులే ప్రత్యేకులు. అందుక్కారణం వారు దేవుని పిల్లలు. కోట్లాది జీవరాశుల సమ్మేళనమే సృష్టి. దేని ప్రత్యేకత దానిదే. ఒకదానికొకటి పొంతన లేనట్లే కన్పిస్తుంటాయి గాని అన్నీ కలిసి జీవిస్తాయి. ఒకదాన్నొకటి కరచుకొని భక్షిస్తుంటాయి. కాని సృష్టిలో వాటి ఉనికికి ఏ ఢోకాలేదు. వాటికేదైనా అపకారం సంభవించి సృష్టిలో ఏకంగా అవి లేకుండానే పోవలసి వస్తే అది నరుల వల్లనే అవాలి గాని వాటంతటవే నశించిపోవు. నరులు దేవుని పోలిక, స్వరూపమని బైబిలు సాక్ష్యమిస్తుంది. దేవుడు సర్వోన్నతుడు, మహోన్నతుడు. మనుష్యులు సృష్టిని తమ ఆధీనంలో ఉంచుకొని పాలించగలుగుతున్నారు. సృష్టిలో సమస్త జీవరాశులపై మన ఆధిక్యత సుస్పష్టం. వాటినేం చేసినా అవి ఎదురు ప్రశ్నించవు. నరుడు దేవుని కుమారుడు. ఆ నరుని నుండే స్త్రీని చేసిన దేవుడు వారిని ఫలించి అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిండించి దాని లోపరచుకోమని ఆశీర్వదించినట్లు ఆదికాండంలో చదువగలం. దేవుని ఆశీర్వాదాన్ని బట్టి మొదటి నరులైన ఆదాము, హవ్వలు ఫలించి విస్తరించారని బైబిల్‌ను బట్టి గ్రహిస్తున్నాం. అలా మొదలైన నరుల ప్రస్థానం నేటికి కోటానుకోట్లుగా కన్పడుతున్నారు. ప్రస్తుతం జీవించియున్నవారి సంఖ్యే సుమారు 700 కోట్లన్నది ఇప్పటి గణాంకం. ఇప్పటికి వరకు చనిపోయినవారెందరో అంచనా కూడా వేయలేం. ఇక ముందు ఈ లోకమెన్నాళ్లుంటుందో, ఇంకెందరు పుడతారో ఎవ్వరికెరుక? దేవునికే ఎరుక! ఏమంటారు? ఇంత మందిలో అనేక జనాంగములున్నాయి. ఒక్కో జనాంగానిది ఒక్కో ప్రత్యేకత. వారి వారి దేశ కాలమాన పరిస్థితులను బట్టివారి రంగు రూపు ఉండుట చూస్తున్నాం. అలాగే వారికి అనేక బాషలుండుట కూడా మనకు తెల్సిందే. దేశాలు, భాషలు ఎలా ఏర్పాడ్డాయని ఆలోచిస్తే లోకంలో జవాబు ఒకింత దొరుకుట అసాధ్యం. కాని బైబిలును చదివినవారికి జవాబు సుళువే!


**★ మహోన్నతుడు జనములను వారి స్వాస్థ్యములను విభాగించినప్పుడు, నరజాతులను ప్రత్యేకించినపుడు....**

జనులను వారి వారికనుకూలమయ్యే ప్రాంతాల్లో దేవుడే వారిని ప్రత్యేకపరచి ఉంచారని లేఖనాన్ని బట్టి గ్రహిస్తుంటే మనకు ఇప్పుడెంతో ఆశ్చర్యంతోబాటు ఆనందంకూడా కల్గుతుంది కదా! భూమి పై ఒక్కొప్రాంతంలో వారు ఒక్కోలా

## 'ఫైవ్‌స్టార్' పక్షుల గూడు.. చంచల్ గూడ జైలు!

రాష్ట్రంలో ప్రస్తుతం చర్చలు దీనిపైనే. పాలించాల్సినవాళ్లే జైళ్ల పాలవుట కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకో పరీక్షే! ఏనాడేమౌతుందోనన్న ఉత్కంఠ స్వపరపక్షాల్లోనూ బలంగానే ఉంది. మద్యంసిండికేట్లపై ఏసీబి దాడులు దీనికి తోడయ్యాయి. మచ్చలేని ముఖ్యమంత్రని స్వపక్షీయులచే చెప్పబడుతున్న కిరణ్‌కుమార్‌రెడ్డి మాత్రం తన పనితాను కూల్‌గా చేసుకెళ్తున్నారు. సభలోనూ దీటుగానే స్పందిస్తున్నారు. ఈ మధ్య కాస్త ఘాటు పెంచారనే భావిస్తున్నారు స్వపక్షీయులు. రాబోయే నెలల్లోనే రాష్ట్రంలో కీలక పరిణామాలు సంభవించినా ఆశ్చర్యపోనక్కర్లేదంటున్నారు విశ్లేషకులు. ఏదేమైనా ప్రజలకు మేలు జరిగితే చాలన్నదే అందరి వాదన. మరెంతమంది చంచల్‌గూడాకు అతిధులుగా? వెళ్లనున్నారో చూడాల్సిందేననీ ప్రజల్లో చర్చలు బలంగానే ఉన్నాయి.

## దేవుడి పాలనే?!



బైబిలు ప్రామాణికంగా బ్రదర్ వైకెయార్ వివరణ.. మార్చి 16-31 'క్రైస్తవనాడు'లో! చదవండి.. చదివించండి.. ఆలోచించండి!

NORTH EAST WEST SOUTH




## 120రోజుల ముందుగానే రైల్వే రిజర్వేషన్!

రైళ్లలో టిక్కెట్లను ఇక నుంచీ 120 రోజుల ముందుగానే రిజర్వుచేసుకోవచ్చు. ఇప్పటి దాకా 90 రోజులు ముందు ఉండేది. మార్చి 10తేదీ నుంచి ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తుంది.

## ఉర్దూలోనూ పోలీస్ నియామక పరీక్షలు

రాష్ట్రంలో నిర్వహిస్తున్న పోలీస్ నియామకానికి నిర్వహించే రాత పరీక్షలను ఇక నుంచి ఉర్దూలోనూ నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు నిబంధనల్లో సవరణలు తీసుకువస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## పేదలకు అందుబాటు రేట్లకే మందులు జీవన్‌ధార మెడికల్ స్టోర్స్

- **50 నుంచి 90 శాతం వరకు తగ్గింపు ధరలో లభ్యం.**
- **7000 విలువ గల మందులు 300 రూపాయలకే కొనుగోలు చేసే అవకాశం.**
- **ఎన్జీవోలు, సేవాసంస్థల ఆధ్వర్యంలో నిర్వాహణ.**
- **రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 34 స్టోర్స్. మరో 75 వరకు రానున్నాయి.**

ప్రజాప్రయోజనార్థం ఆయా షాపులున్న ప్రాంతాలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం.

*లోకోక్తి :* మానవ హక్కులకు గౌరవం లభించినప్పుడు మాత్రమే మహిళాసాధికారత సాధ్యమౌతుంది - మనాజ్ అఫ్ఖమీ, ఇరాన్ మహిళా ఉద్యమనేత.


## రైతులకు రుణాలు ఫోన్‌కాల్ దూరంలో..!

- ప్రస్తుతం శ్రీకాకుళం, మెదక్‌జిల్లాలు
- తర్వాత మిగతా జిల్లాలకు

రైతులకు రుణాలందించుట ఇకపై సులభతరం చేయనుంది నాబార్డు. ఫోన్‌కాల్ ద్వారా ఇంటిదగ్గరే ఉంటూ రుణం పొందే అవకాశం ప్రస్తుతం శ్రీకాకుళం, మెదక్ జిల్లాల రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. మిగతా జిల్లాలకు ఈ సదుపాయం విస్తరించనున్నారు.

టీవీల్లోనూ, బహిరంగ సభల్లోనూ బోధిస్తున్న వారికో మాట! 2
వెతకాల్సింది దేవున్నే / దేవుని జ్ఞానం- మానవ విజ్ఞానం - భూమి 3
'లోకంలో' గొప్పోళ్లే..! 'దేవునిలో' దౌర్భాగ్యులేమో?! సరిచూసుకోండి!!! 5
విశ్వాసులకో హెచ్చరిక! 6
యేసు చేసిన, చేయమన్న పరిచర్యలంటే ఇవేనా...? 7
పిల్లలు పాపులు కారు 8

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




ఉంటారు. ఆయా ప్రాంతాల్లో పుట్టిన, లేక పుడుతున్న వారందరూ అలాగే ఉండుట చూస్తున్నాం. ఆఫ్రికా వారొకలా, జపానువారొకలా, చైనీయులొకలా, భారతీయులొకలా ఇదంతా గమనిస్తుంటే ఎవరికైనా ఆశ్చర్యంగానే ఉంటుంది. ఇక దేశాలెలా ఏర్పడ్డాయో చూద్దాం...

**★ ....వారిలో ఒకని పేరు పెలెగు, ఏలయనగా అతని దినములలో భూమి దేశములుగా విభాగింపబడెను.**

ఎప్పుడో పూర్వకాలమందు పెలెగు అనునతడు జీవించిన దినములలోనే భూమి దేశములుగా విభాగింపబడెనని బైబిలు చెప్పుట మనకెంతో ఆదరణ ఇతరులకు ఆశ్చర్యం. కాదంటారా? అవుననే అనగలం. ఇంతవరకు దేవుడే నరజాతులను ప్రత్యేక పరచినట్లు, భూమిని దేశములుగా విభాగించినట్లు లేఖనాల్లో చూసాం. ఈ విషయం ప్రపంచంలో అనేకులకు తెలియదు. ప్రశ్నిస్తే జవాబు చెప్పని వారెందరో కనబడతారు. కాని మనమైతే బైబిలును బట్టి ఆయా ప్రశ్నలకు జవాబు ఇవ్వగలం. అందుకు 'దేవునికి స్తోత్రం'.

ఇక భాషలను గూర్చి బైబిలిచ్చు సాక్ష్యమేంటో కూడా చూద్దాం. పూర్వ కాలంలోనే జనాంగాలన్నీ ఒకేచోట ఒకే భాషను కలిగున్నట్లు బైబిల్లో చూడగలం. వారంతా కూడి ఆకాశాన్నంటే గోపురముతో బాటు తామంతా నివశించడానికి అవసరమయ్యే పట్టణాన్ని కట్ట సంకల్పించారని దేవుని వాక్యం తెలుపుతుంది. అలా కట్టి పేరు సంపాదించుకొందామని వారు భావించినట్లు అక్కడే చదువగలం. అది దేవుని ఉద్ధ్యేశానికి భిన్నమైనది. దేవుని ఉద్దేశ్యం - వారు ఫలించి విస్తరించాలని. భూమిని నిండించి దాని లోపరచుకోవాలని. తద్విరుద్దంగా నాటి జనాంగం చేయుటను బట్టి దేవుడు వారి భాషలను మార్చి వారిని భూమియందంతటను చెదరిగొట్టినట్లు చదువగలం. ఈ చర్యను బట్టి కొందరు దేవునిని తప్పుగా అర్థం చేసుకొన్నారని తెలుస్తుంది. దేవుని చర్యలెప్పుడు సహేతుకమైనవే. ఎందుకంటే వారలా కట్టుకుంటూ పైపైకి పోతుంటే ఏదో ఒకనాడు ఆ గోపురమే వారిపై పడిపోతుంది. తద్వారా దేవుని పిల్లలైన వారిలో ఎందరో చనిపోతారు. ఫలించి విస్తరించాలన్న దేవుని కోరిక తీర్చక, వారు చనిపోవుట దేవుడు ఎలా ఇష్టపడతారు? ఆలోచించాలి. అంతెందుకు మన బిడ్డలు ఎదిగి హాయిగా జీవిస్తూ ఫలిస్తుండాలని కోరుకోమా? కచ్చితంగా కోరుతాం. మనం కూడా దేవుని బిడ్డలమేగా! అందుకే భవిష్యత్తు ఎరిగిన దేవుడు దేశాలను, భాషలను ఏర్పాటుచేసి తన బిడ్డలు భూమియందు సుఖసంతోషాలతో జీవించాలని ఆశించారు. మనకోసం భూమిపైనా, లోపలా ఏర్పాటు చేసిన వాటిని అనుభవిస్తూ వాటిని మనకోసం ముందుగానే సిద్ధపరచిన దేవుని ప్రేమ ఎట్టిదో తెలుసుకొంటుంటే ఎంతో ఆశ్చర్యం కలుగకమానదు. మనకోసం భూమిని సిద్ధపరచి అందు ఇట్టి ఘనమైన ఏర్పాట్లను చేసిన దేవునిగూర్చి మనందరం ఆలోచిస్తూ ఆయన్ను మాత్రమే మహిమపర్చాలని ఎరగాలి. తద్వారా మన జీవితం ముగియగానే మనల్ని మరలా ఆయనే తన చెంతకు చేర్చుకొంటారని చెప్పే బైబిలు ప్రకటన వినుట శ్రేయస్కరం. జనాంగములను చేసిన దేవుడే జనాంగములకు అధిపతియై యుండుట మంచిది. మనల్ని పాలించేది దేవుడైయుండాలి. ఆయనచే ఏర్పరచబడిన పాలకుల పాలనలో మనం సంతోషిస్తూ దేవుని స్తుతించాలి. అట్టి జనులున్న దేశం ఆశీర్వాదానికి నోచుకుంటుందనుటలో సందేహమే లేదు. లోకంలో పాలకులు, అధిపతులు ఎందరైనా ఉండొచ్చు గాక! అయితే దేవుడే 'జనాధిపతి' అని ఎరుగుతూ అనేకులకు తెలియపరచువారే ఆధ్యాత్మిక నాయకులు. వారి మాటలు విని ఆచరించుట జనములకు ఆశీర్వాదకారణం కాగలదు. మీపై నాయకులుగానున్నవారు దేవునికి లెక్క అప్పగింప వలసినవారని బైబిలు భరోసా ఇస్తుంది. అందునుబట్టి నాయకులను లెక్క అడిగేది దేవుడని వారు గ్రహించాలి. దేవునిని ఎవరూ మోసగించలేరు. ఏమార్చలేరు. అందువల్లే అనేకమంది నాయకులు తర్వాత రోజుల్లో గుర్తింపులేకుండా పోతున్నారు. కొందరేమో అనుకోని విధంగా గొప్ప నాయకులుగా తీర్చబడుతున్నారు. లోకంలో అందరిచే గౌరవించబడుతున్నారు. పాలించే నాయకులందరూ తమపై ఉండి నడిపించే 'జనాధిపతి'అయిన దేవుడున్నాడని గుర్తుంచు కోవాలి. అలాంటి వారే కలకాలం సుఖసంతోషానందాలతో ఉంటూ దేవుని జనాంగమును పాలించగలరు. అట్టివారికి అన్ని విధాలా దేవుడే సంరక్షకుడు. మనకు అట్టినాయకులే అనుగ్రహించబడాలి. అనుగ్రహించబడినవారు సక్రమపాలన అందించగలరు. అందుకు మనవంతుగా దేవునిని ప్రార్థిద్దాం.

**★ యెహోవా ఆకాశమందు తన సిహాసనమును స్థిరపరచియున్నాడు. ఆయన అన్నిటిమీద రాజ్యపాలన చేయుచున్నాడు.**

**టిప్స్** ✻ గిన్నెడు వేపాకు రసానికి పావు వంతు కొబ్బరి నూనె చేర్చి గోరువెచ్చగా చేసి మోకాళ్లకు మర్ధన చేయాలి. ఇలా చేస్తే మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది.

✻ ఉల్లిపాయలు తరుగుతున్నప్పుడు ఆ ఘాటుకు కన్నీళ్లు వస్తుంటాయి. ముందుగా వాటిని కాసేపు నీళ్లలో ఉంచి, ఆపై తరిగితే ఈ బెడద ఉండదు.

✻ పులిహోర చేసేటప్పుడు అన్నం ఉడికే సమయంలో చెంచా నెయ్యి కానీ వేస్తే అన్నం ముద్ద కాకుండా పొడిపొడిగా వస్తుంది.

# టివీల్లోనూ, బహిరంగ సభల్లోనూ బోధిస్తున్న వారికో మాట!

తప్పుడు బోధలు, ఇష్టానుసార బోధలతో క్రైస్తవులను గలిబిలి చేస్తున్నవారెవరిని విడిచిపెట్టం. బైబిల్లో వ్రాయబడిన వాటి ప్రకారం వారి బోధలను ఖండిస్తాం. నిజమేంటో తెలియజేస్తాం. టి.వి.ల్లో కనబడే అనేకమంది బోధించేవాటిని గ్రుడ్డిగా నమ్మే అమాయకులైనవారున్నారు. ఆ బోధల మాయలోపడి తమ కష్టార్జితాన్ని వారికిస్తున్నవారున్నారు. అవి అనేకచోట్ల బోధకులకు ఆస్తులుగా మారుతున్నాయేగాని ప్రభువు పరిచర్యకు ఉపయోగపడక దుర్వినియోగం అవుతున్న సంఘటనలు చూస్తున్నాం.. వింటున్నాం. ఈ జాడ్యం బహిరంగ సభల్లో బోధిస్తున్న అనేకుల్లోనూ కన్పడుతుంది. వారినీ విడిచిపెట్టం. తప్పుడు బోధలు నరకానికి మార్గాలని బైబిలు చెబుతుంది. ఆ నరకాగ్ని నుండి కొందరినైనా రక్షించాలన్న మా తాపత్రయమే ఇది. రాష్ట్రవ్యాప్తంగానున్న అనేకమంది వాక్యాసక్తిపరుల ఆవేదన కూడాను. *- బ్రదర్ వై. కనకరాజు*

బైబిలును మరింత నేర్చుకోవాలన్న ఆసక్తిగల వారికి మాత్రమే!

## బైబిలుపై ప్రతి ప్రశ్నకు, సందేహానికి జవాబు!

ఇకపై సుళువు!!

ఈ గొప్ప అవకాశాన్ని విడువకండి! సద్వినియోగం చేసుకోండి!!

***మీరు విశాఖవాసులైతే?*** మీకో మహత్తర అవకాశం. **'ప్రతి ఆదివారం'** సాయంత్రం **5** నుంచి **9** గంటల వరకు మీ ప్రశ్నలకు, సందేహాలకు తగు సమాధానాలిస్తారు.

***దూరప్రాంతీయులైతే?*** మీరు విశాఖ వస్తే ఫోన్ చేయండి. 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజును కలిసి తగు జవాబులు పొందొచ్చు. లేదా మీ ప్రాంతాలకు వచ్చినప్పుడు మిమ్మల్ని కలుస్తారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గలవారందరూ అవకాశాన్నిబట్టి వినియోగించుకోవచ్చు.

ప్రశ్నలు సందేహాలపై విశాఖ కార్యాలయానికి వ్రాయండి. 'క్రైస్తవనాడు'లో జవాబులు చదవండి

## టిప్స్

✻ ఇంట్లో తయారుచేసే బిస్కెట్లు ఎక్కువ రోజులు కరకరలాడాలంటే.. మైదాకు చెంచా బియ్యం పిండి కలిపి చూడండి.

✻ తెల్లని గోడలపై పడిన ఇంకుమరకల్ని తొలగించాలంటే.. ముందుగా ఆ ప్రాంతాన్ని టూత్‌పేస్టుతో రుద్ది ఆ తరవాత తడి వస్త్రంతో తుడిచేస్తే చాలు.

✻ అలంకరణ కోసం ఉపయోగించే పూల కూజాల్లో కొద్దిగా వంట సోడా వేస్తే పూలు తాజాగా ఉంటాయి.

✻ వంటగట్టును తుడిచేటప్పుడు ఆవనూనెలో అద్దిన వస్త్రంతో తుడిస్తే ఈగల సమస్య ఉండదు.

✻ అయిపోయిన టూత్‌పేస్ట్ ట్యూబ్‌ని వేన్నీళ్లలో వేస్తే చివరి వరకు వినియోగించవచ్చు.

✻ నిమ్మరసం, నీలిమందు కలిపిన నీళ్లలో ముంచిన వస్త్రంతో ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు తుడిస్తే అవి కొత్తవాటిలా ఉంటాయి.

**లోకోక్తి :** **పరమాత్మ గాలిపటంలా దూరంగా ఉన్నా, భక్తి అనే దారం మన చేతిలో ఉంటే గాలిపటంలా ఆయన మన స్వాధీనంలో ఉన్నట్లే.**

**గమనిక**

(6x15 cm మధ్యపేజీల్లో) క్రైస్తవనాడులో ప్రకటించుటకు కనీస ధర వెయ్యి రూపాయలు మాత్రమే! అందుకు అనుకూలమైన వారు మాత్రమే సంప్రదించగలరు. అనవసర చర్చలు, కాల యాపన నియంత్రించుటకే ఈ విధంగా తెలియ జేస్తున్నాం. -ఎడిటర్

## YouTube లో 'క్రైస్తవనాడు' పాఠకులకో సదవకాశం!

ఇప్పటి వరకు బ్రదర్ వైకెయార్, వైయల్ రవిరాజుల కలం ద్వారా ఆశ్చర్యకర వివరణలు చదివారు.. ఇకముందూ చదువుతూనే ఉంటారు.

**ఇకపై వారిని చూస్తూ వారి గలం ద్వారా వినగలరు.**

**మీ ప్రశ్నలు సందేహాలు సంధించండి...**

**వాటికి జవాబులు చూడండి!**

బైబిల్లోగల మరనేక అంశాలపై ఆశ్చర్యకర వివరణలు కూడా చూచే అవకాశం... ఇంటర్‌నెట్ ద్వారా యూట్యూబ్‌లో వీక్షించగలరు. **youtube** లోకెళ్లి **christavanaadu** అని టైప్ చెయ్యండి చాలు! ప్రస్తుతం రికార్డింగ్ జరుగుతోంది. త్వరలో అప్‌లోడ్ చేస్తాం. మా కొరకు మీ కుటుంబ ప్రార్ధనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
సంపుటి : 6 సంచిక : 10 2012 ఫిబ్రవరి 16-29



# వెతకాల్సింది దేవున్నే

**దే**వున్నెరిగామని, నిజదేవుని సేవకులం మేమేనని గొప్పగా చెప్పుకొను వారెందరో మనకు కన్పడుతుంటారు. దేవుని పేరున అనేక విధాల ధన సంపాదనలో ఫలించి కూర్చుకొని 'పోయే' వారెందర్నో కూడా చూస్తునే ఉన్నాం. దేవుని పేరున సమకూరిందేదైనా అది దేవుడిచ్చిన 'దానం' అని గుర్తించాలి. దేవుడు యజమానియైతే ఆయన ఇచ్చువాటితో ఆయనకొరకు పనిచెయ్యాలి. వాటితో తమకిష్టమైనవి, అంతకు ముందు తమ బ్రతుకుల్లో పొందలేమనుకున్నవైన ఆస్తులు, వస్తువాహనాదులు కొనుక్కొని విలాసాలు వెలగబెట్టుట ఎంత వరకు న్యాయం? ఆలోచించాలి! అలాంటి వారిని వాక్యమెరిగినవారు, సేవాతత్పరులు ఏమంటున్నారంటే.... వీరు దేవునితోనే సహవాసం చేసి ఆయనతో చెలికాడా అని పిలిపించుకొన్న ఇస్కరియోతుయూదా లాంటివారేనంటున్నారు! సేవలో అట్టి వారెప్పుడూ ఉంటూనే ఉంటారని కూడా చెప్తుంటారు. ప్రియసేవకులూ, విశ్వాసులూ మీరట్టి వారై ఉండకూడదనే నా ఆశ. ఎవరైనా దేవుని వెతక్కుండా ఆస్తులు వెతుకుతూ సంపాదించుకొంటూ 'పోతే'! అట్టివారు దేవుని దృష్టిలో 'అవివేకులే' నంటుంది వాక్యం. వివేకులు ఏమీలేని తమను ఇంతగొప్పగా లోకానికి చూపిన దేవుని శక్తిని మా జీవితాంతం వరకు పొందుతూ, ఆ శక్తితోనే అనేకులను దేవుని మార్గానికి నడపాలి అని భావిస్తారు. అందుకై వారికి దేవుడేమిచ్చినా వాటిని ఆస్తులుగా మార్చుకొంటూ 'పోక' దేవునికోసం, ఆయన చేయమన్న పరిచర్యలకోసం ఖర్చుపెడ్తారు. అట్టివారు నిరంతరం వెదికేది దేవుని సన్నిధే సుమా! అదే వారికాశీర్వాదం. ఈ కోవకు చెందిన వారు ప్రతి తరంలోను ఉంటూనే ఉంటారు. కాబట్టే దేవుని ప్రణాళిక భూమిపై నెరవేరుతూనే ఉంటుంది. ఆ ప్రణాళికను అమలు చేయుటకు మనల్ని ఎంచుకొన్న దేవునికి కృతజ్ఞులమై ఉండాలి. నమ్మకస్తులంగా బ్రతకాలి. మన బ్రతుకుకాలమంతా దేవున్ని ఆయన వాక్యము ద్వారా వెతకాలి. తద్వారా అనేకులకు మనము ఆశీర్వాదకారకులమవాలి. మనమట్టి వివేకం కలిగి దేవున్ని లేఖనాల్లో వెతుకుతుంటే.... ఆయన మనల్ని వెతుకుతుంటారని అదే లేఖనం చెప్పుట ఆశ్చర్యంగా లేదూ?! ఆయన దృష్టి పడినవారి బ్రతుకు లెంత ధన్యములో! ఆలోచించండి.. ఆచరించండి!!

★ **యెహోవా క్రియలు గొప్పవి. 'వాటియందు' 'ఇష్టము' గలవారందరు 'వాటిని' విచారించుదురు.**

*ప్రియులారా మీకేమి ఇష్టంగా ఉన్నాయో ఓ సారి మీకై మీరే పరీక్షించుకోండి! అంతకుముందే దేవుని 'క్రియలంటే ఎంటో' లేఖనాల ప్రకారం మాత్రమే ఎరగండి! అందుకు నిరంతరం బైబిలును ధ్యానించండి.*

**( ....ఇది మునుపటిదే ! పాఠకుల కోరికపై మరలా రిపీటైంది!!)**

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

**CHRISTAVANAADU ON LINE A/C** Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.

**ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.**

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.



బ్రదర్ వై.ఎల్. రవిరాజు
(ఎడిటర్ పెద్ద కుమారుడు)

మనుష్యుల ఆలోచనలన్ని ఒక్క శాతమైతే దేవుడు ఆలోచనలు దానికి అందనివి. ఎందుకంటే మనుష్యులు దేవుడు సృష్టించిన సృష్టిని పరిశోధిస్తున్నా, కనీసం దానికి పది శాతానికి మించి ఇప్పటికి అందలేదని చెప్తున్నారు కాబట్టి. దేవుడు సృష్టిస్తేనే కదా మానవుని పరిశోధనలైన పరిశీలనలైనా. భూమిని గూర్చి తెలుసుకున్నది కొంత శాతమైతే దేవుడు తన 'దివ్యజ్ఞాన గ్రంథమైన బైబిల్'లో వందశాతం వ్రాయించారు. భూమి ఎప్పుడు పండుతుందో చెప్పగలుగు తున్నారు. కాని ఎలా పండుతుందో చెప్పలేకున్నారు. ఇలాంటి ఆలోచనలు శాస్త్రవేత్తలకురావు. ఒకవేల వచ్చినా అది ప్రకృతి ధర్మం అంటారు. మనకైతే దేవుడు ఆశ్చర్యకరమైన అంశాలు గల '66' పుస్తకముల సంకలనాల్ని ఒకే ఒక చక్కనైన గ్రంథం బైబిల్‌గా మలచి మనకిచ్చారు. దేవుడు తన ఉద్దేశాన్ని ఆ గ్రంథంలో ఉంచి మనల్ని చదివి ధ్యానించమన్నారు.

భూమి పండేది మనకోసమేనని మనకు తెలుసు. భూమి ఇప్పుడు తగినవిధంగా పండకపోవడంవల్ల ఎంతోమంది రైతులు చనిపోవుట మనం పత్రికల్లోను, టి.వి.లలోనూ చూస్తున్నాం. దేవుడు భూమికి సారం ఇచ్చారు. మరి, పండటంలేదేమని మనం ఒకసారి ఆలోచిస్తే దానికి కారణం మనమే అంటున్నారు దేవుడు. అలా ఎప్పటినుండి అయిందో తెలుసుకోవాలంటే బైబిల్లో ఈ క్రింది వచనం చదవాల్సిందే!

★ **అది ముండ్ల తుప్పలను గచ్చ పొదలను నీకు మొలిపించును.**

ఆదిలోనే దేవుని శాపాన్ని భూమి ప్రత్యక్షంగాను, మనిషి పరోక్షంగాను పొందినట్లు బైబిలు నిర్ద్వందంగా తెలుపుతుంది. ఆదాము, దేవుడు చెప్పిన మాటను వినకపోవుట వలనే శాపం వచ్చిందని మనకు అర్థమవుతుంది. మొదటిలోనే తప్పు జరిగింది. మరిప్పుడు కూడా దేవుని మాట వినకపోవుట వలననే కదా సారవంతమైన భూమి కూడా నిస్సారం అవుతుంది. మనం చేసిన తప్పుకి దేవుడు భూమికి శిక్షవేశారు. ఎందుకంటే మనం బ్రతుకుతుంది భూమి మీదే కాబట్టి. భూమి తన సారాన్ని మరలా పొందుతుందా అని ఆలోచిస్తే... మానవులకొచ్చే ప్రతి సందేహానికి దేవుడు చెప్పిన సమాధానం బైబిల్లో కనబడుతుంది. తద్వారా పరిష్కారం దొరుకుతుంది.

★ **మీరు నా** (దేవుని) **కట్టడలను బట్టి నడుచుకొని నా ఆజ్ఞలను ఆచరించి వాటిని అనుసరించి ప్రవర్తించిన యెడల 'మీ' వర్షకాలములో మీకు వర్షమిచ్చెదను. 'మీ' భూమి పంటలనిచ్చును. 'మీ' పొలముల చెట్లు ఫలించును.**

మనం ఆయన కట్టడలను బట్టి నడిచి ఆయన ఆజ్ఞలను పాటిస్తే అప్పుడు వర్షం వర్షిస్తుంది, మనదనుకునే భూమి పండుతుంది.

★ **ప్రజలందరు నిన్ను స్తుతించుదురు గాక అప్పుడు భూమి దాని ఫలములిచ్చును.**

పై వాక్యము దేవుడు ఎంతో బాధతో వ్రాయించిందిగా మనకు కనబడుతుంది. ఎందుకంటే ఏ తండ్రైనా కొడుకు చేయి దాటిపోతుంటే తప్పనిసరిగా ఎంతో బాధతో 'నువ్వు ముందు నా మాట విను - అప్పుడు నీకు అన్నం పెడతాను' అని కోపంతో అంటాడు. మరి దేవుడు కూడా విసిగిపోయి తన ప్రవక్త నోట నుండి పలికిన మాటే అది.

ప్రజలు స్తుతిస్తేనే భూమి పండుతుందని దేవుడు చెప్పింది గ్రహించే ఉంటారు. అందుక్కారణాన్ని తెలుసుకున్నారని నమ్ముతున్నా. అట్టి ఘనమైన దేవునికి ఆదివారంనాడో గంట ఇచ్చి, మిగిలిన '23' గంటలేగాక మిగతా వారమంతా తమ అవసరాలకే వాడుతున్నారు అత్యధికులు. ఇది చాలా బాధాకరం. దేవునికి ఒక గంట ప్రత్యేకంగా కేటాయించమని దేవుడు ఎక్కడా చెప్పలేదు. దివారాత్రులు ధ్యానించమన్నారు. ఆలోచించండి! ఆచరించండి! 'క్రైస్తవనాడు' పేపరు కొరకు ప్రార్థించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, వై.ఎల్. రవిరాజు, 9393121588, 9985656511

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.

# ఫిబ్రవరి...నాడు !

History...'FEBRUARY'!



**18 ఫిబ్రవరి**
❖ క్రీ.శ. 1911లో మనదేశంలో మొట్టమొదటిసారి వాయు మార్గాన ఉత్తరాల బట్వాడా ప్రారంభమైంది. ఆ రోజు విమానంలో అలహాబాదు నుంచి నైనీ (దాదాపు 6మైళ్ల దూరం)కి 6,500 ఉత్తరాలు బట్వాడా చేశారు. 1923 దాకా అమెరికాలో కూడా ఎయిర్‌మెయిల్ సదుపాయం లేదు.

**19 ఫిబ్రవరి**
❖ క్రీ.శ. 1986లో సుదీర్ఘకాలం పాటు అంతరిక్షంలో సేవలందించిన 'మిర్ స్పేస్ స్టేషన్'ను రష్యా ప్రయోగించింది. ఎనిమిది రోజులు తక్కువ పదిసంవత్సరాల పాటు భూకక్ష్యలో ఉన్న మిర్ మార్చి 23, 2001న దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో కూలిపోయింది.

**20 ఫిబ్రవరి**
❖ క్రీ.శ. 1947లో భారతదేశానికి 1948 జూన్‌లోగా స్వాతంత్ర్యాన్నిస్తామని బ్రిటన్ ప్రధాని క్లెమెంట్ అట్లీ ప్రకటించాడు.

**21 ఫిబ్రవరి**
❖ క్రీ.శ. 1937లో క్యాలిఫోర్నియాకు చెందిన వాల్డో వాటర్‌మ్యాన్ ఎగిరేకారును రూపొందించాడు. దాని పేరు 'ఏరోబైల్'

**21 ఫిబ్రవరి**
❖ క్రీ.శ. 1953లో ఫ్రాన్సిస్ క్రిక్, డాక్టర్ జేమ్స్ వాట్సన్‌లు డి.ఎన్.ఎ. జన్యుపటాన్ని ఆవిష్కరించారు. (ఫిబ్రవరి 21)

**22 ఫిబ్రవరి**
❖ క్రీ.శ. 1997లో స్కాట్‌లాండు ప్రభుత్వ పరిశోధన సంస్థ రోస్లిన్ ఇన్‌స్టిట్యూట్‌కి చెందిన శాస్త్రవేత్తలు ఇయాన్‌విల్మట్ నేతృత్వంలో తాము క్లోనింగ్ ప్రక్రియ ద్వారా 'డాలీ' అనే గొర్రెపిల్లను సృష్టించినట్లు ప్రకటించారు. (ఫిబ్రవరి 22)

**22 ఫిబ్రవరి**
❖ క్రీ.శ. 2006లో ప్రపంచంలోనే అతిపెద్ద సెక్యూరిటీ కంపెనీ 'సెక్యూరిటన్' డిపోలో ప్రవేశించిన ఆరుగురు దొంగలు దాదాపు నాలుగొందల కోట్ల రూపాయలకు పైగా దోచుకుపోయారు. ఇది బ్రిటన్ చరిత్రలోనే అతిపెద్ద దోపిడి.

**23 ఫిబ్రవరి**
❖ క్రీ.శ. 1503లో తొలి తెలుగు వాగ్గేయకారుడు అన్నమయ్య పరమపదించారు.

**23 ఫిబ్రవరి**
❖ క్రీ.శ. 1962లో దేశంలో కలరాను నివారించే దిశగా కోల్‌కతలో 'ద కలరా రీసెర్చ్ సెంటర్'ను స్థాపించారు.

**24 ఫిబ్రవరి**
❖ క్రీ.శ. 1952లో ఎంప్లాయిస్ స్టేట్ ఇన్స్యూరెన్స్ పథకం తొలిసారి ఢిల్లీ, కాన్పూరుల్లో అమలైంది.

**25 ఫిబ్రవరి**
❖ క్రీ.శ. 1568లో తెలివికీ చాతుర్యానికీ ప్రసిద్ధి పొందిన బీర్బల్ అస్తమయం. అక్బర్ అత్యంత అంతరంగిక సలహాదారుల్లో(నవరత్నాలు) కీలకమైన వ్యక్తిగా విధూషకుడిగా మాత్రమే ప్రపంచానికి తెలిసిన బీర్బల్ అఫ్గానిస్థాన్‌కు చెందిన పష్తూన్ తెగలతో జరిగిన యుద్ధంలో వీరోచితంగా పోరాడి మరణించాడు. బీర్బల్ మరణంతో కుంగిపోయిన అక్బర్ చాలా నెలల పాటు ఆ బాధ నుంచి తేరుకోలేకపోయాడనీ ఎవరితో మాట్లాడేవాడు కాదనీ చరిత్రకారులంటారు.

**26 ఫిబ్రవరి**
❖ క్రీ.శ. 1952లో తమ దేశం అణుబాంబును కలిగి ఉందని బ్రిటన్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ ప్రపంచానికి ప్రకటించారు.

**27 ఫిబ్రవరి**
❖ క్రీ.శ. 1900లో బ్రిటన్‌లో లేబర్‌పార్టీ స్థాపన.

**28 ఫిబ్రవరి**
❖ క్రీ.శ. 1928లో 'నేషనల్ సైన్స్ డే' ను రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన రోజు.

**29 ఫిబ్రవరి**
❖ క్రీ.శ. 1504లో కొత్తప్రదేశాలను అన్వేషణలో కొలంబస్ నేటి జమైకా ప్రాంతానికి చేరుకొన్నాడు. స్థానికులు అతనికి సాయం చేయడానికి నిరాకరించడంతో.. తనకు సాయం చేయకపోతే చంద్రుణ్ని మాయం చేస్తానని వారిని బెదిరించాడు. ఆరోజు చంద్రగ్రహణం. ఆ విషయం కొలంబస్‌కు ముందే తెలుసు. అతనన్నట్టే కొద్దిసేపటికి గ్రహణం పట్టడంతో వారు బెంబేలుపడి కొలంబస్ కోరింది ఇస్తామని వేడుకున్నారు. ఆ మేరకు వారితో ఒప్పందం కూడా రాయించుకున్నాడు కొలంబస్.

## టిప్స్

✻ పచ్చి కొబ్బరి చిప్పల లోపల కొద్దిగా నిమ్మరసం పూస్తూ ఉంటే వారం వరకు తాజాగా ఉంటాయి.

✻ ఇంగువ గడ్డ కడితే.. ఆ డబ్బాలో నాలుగు పచ్చి మిరపకాయలు వేస్తే పొడిగా అవుతుంది.

✻ దుస్తుల మీద బురద మరకలు పడితే వాటిని బంగాళాదుంప ఉడికించిన నీళ్లలో నానబెట్టి ఉతికితే మరకలు వదులుతాయి.

# నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం

## జాతీయ మైనార్టీ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా మైనారిటీలకు గల వివిధ పథకాలు



పాస్టర్ కె. సుందర్ రాజు

### 5. ఉపాధి కల్పన శిక్షణ పథకాలు

**ఎ. సెక్యూరిటీ గార్డుల శిక్షణ పథకములు**

రాష్ట్రమంతటి నుండి వచ్చిన మైనారిటీలకు చెందిన వారికి కార్పోరేషన్ సెక్యూరిటీ గార్డులుగా మెనర్సు డిటెక్టివ్ మరియు సర్వీసెస్, హైదరాబాదు వారి ద్వారా శిక్షణ ఏర్పచినది.

| | |
|---|---|
| వయస్సు | 18-35 సం. మధ్య |
| విద్యార్హత | 8వ తరగతి |
| తల్లిదండ్రుల/ గార్డియన్‌ల ఆదాయం | సం.కు. 44.000 వరకు |
| ఆరోగ్యము | శారీరకంగా బాగుండాలి, మంచి దృష్టి, వినికిడి కల్గి ఉండాలి. |
| శిక్షనా కాలము | 2 నెలలు |
| స్టయిఫండ్ | నెలకు రూ. 200 రెండు జతల దుస్తులు, టోపీలు, బూట్లు, బెల్టులు. |
| ఉద్యోగావకాశాలు | వైద్యపరీక్షలు, వ్యక్తిగత తనిఖీ |

**బి. షాప్ ఫ్లోర్ వర్కర్స్ శిక్షణా పథకము**

మైనారిటీ మహిళలకు షాప్ వర్కర్స్‌గా అపారెల్ ఎక్స్‌ఫోర్ట్ పార్క్, గుండ్ల పోచంపల్లి (మేడ్చల్ దగ్గర) రంగారెడ్డి జిల్లాలో శిక్షణ ఇవ్వడానికి కార్పోరేషన్ ఏర్పాటు.

| | |
|---|---|
| వయస్సు | 26-46 సం. మధ్య |
| విద్యార్హత | 8వ తరగతి |
| ఆదాయం | సం.కు 44.000 వరకు |
| శిక్షణా కాలము | 3 నెలలు |
| స్టయిఫండ్ | నెలకు రూ.500 |
| ఉద్యోగావకాశాలు | శిక్షణ పొందిన వారికి అందరికి అపారెల్ పార్కులో ఉద్యోగాలు |

మరిన్ని వివరాలున్న **'నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం'** పుస్తకం కావాలన్నా, పాస్టర్ సుందర్‌రాజుగారిని కలవాలన్నా ....
**పాస్టర్ కె. సుందర్‌రాజు**
ఫౌండర్ & ప్రెసిడెంట్ : ఆల్ క్రిస్టియన్ రైట్స్,
స్వర్ణముఖి నగర్ (తెట్టు),
శ్రీకాళహస్తి - 517 644

**సి. మారుతి 4 వీలర్ సర్వీస్ శిక్షణా పథకం**

మైనారిటీ అభ్యర్థులకు మెసర్స్ మిత్రా ఏజన్సీ, హైదరాబాద్ ద్వారా మారుతీ సర్వీసింగ్‌లో శిక్షణ ఇవ్వబడుతుంది.

| | |
|---|---|
| వయస్సు | 81-25 సం.ల మధ్య |
| విద్యార్హత | ఐ.టి.ఐ.పాస్ ( మోటర్ ట్రేడ్) పాలిటెక్నిక్ డిప్లొమో (ఆటోమోబైల్ మెకానికల్) |
| శిక్షణా కాలము | 2 నెలలు |
| స్టయిఫండ్ | నెలకు రూ.250 శిక్షణ |
| తరువాత మారుతి | కార్లుకు సొంతంగా రిపేరు చేయడానికి టూల్స్‌కిట్, కొనడానికి, చేయడానికి రూ.9500 రుణం ఇవ్వబడును. |
| ఉద్యోగావకాశాలు | శిక్షన పొందిన వారికి మెసర్స్ మిత్రా ఏజెన్సీస్, వర్క్ షాపులో ఉద్యోగావకాశాం లేక వారు స్వంతంగా వర్క్ షాపులు తెరువవచ్చును. |

డి. కార్పోరేషన్ జన శిక్షణ సంస్థాన్, హైదరాబాదు వారి ద్వారా డోమ్య సంఘ సభ్యులకు ఈ క్రింది ఉపాధి కల్పన, సాకేతిక శిక్షణా పథకాలలో శిక్షణా తరగతులు ఏర్పాటు చేయుచున్నది.

(మిగతా వచ్చే సంచికలో...)

**లోకోక్తులు :** ❖ తలుపుతీస్తే పంజరంలో చిలుక ఎగిరిపోతుంది. తొమ్మిది తలుపులు తీసి ఉన్న శరీరంలో చిలుక ఏ క్షణంలోనైనా ఎగిరిపోవచ్చని జ్ఞానంతో మనిషి ప్రవర్తించాలి.

❖ ఆదర్శం నిలుపుకోలేని మనిషి అభివృద్ధి సాధించలేరు.

❖ తప్పు చేశారని ప్రతి ఒక్కరినీ ద్వేషిస్తూపోతే తుదకు ప్రేమించడానికి ఎవరూ మిగలరు.




# 'లోకంలో' గొప్పోళ్లే..! 'దేవునిలో' దౌర్భాగ్యులేమో?! సరిచూసుకోండి!!!

❑ క్రీస్తులో 'సర్వీసు' 30 ఏళ్లకు పైమాటే? ❑ లోకంలో.... జీవితాంతం వరకు ❑ ఆస్తులకేం తక్కువలేదు ❑ సంఘంలో సమాజంలో గౌరవం లేదు ❑ సేవలో భ్రష్టత్వం ❑ సహకారంలో నిత్య దరిద్రం ❑ వాగ్దానాలకు కొదువలేదు ❑ వాగ్దానాలు నెరవేర్చుట లేఖనం నెరవేర్పన్నది గ్రహింపులేదు ❑ ఇట్టివారే దేవునిలో దౌర్భాగ్యులు ❑ ఇవి లేఖన పండితుల చర్చల్లో వినబడే మాటలు; మీరేమంటారు?

★ *వెదజల్లి అభివృద్ధి పొందువారు కలరు. 'తగిన' దానికన్నా 'తక్కువ' ఇచ్చి 'లేమికి' వచ్చువారు కలరు.*

*మీరిట్టికోవకు చెందినవారు కారాదనే మా ఆశ ఆకాంక్ష. మీ స్తోమతను బట్టి 'తగిన' దాన్ని మీరివ్వాలి. అంతేగాని ఏదో ఇచ్చాం కదా అని అనుకోరాదు. మన పరిస్థితి, హోదానుబట్టి ఇవ్వగలిగితేనే మేలు. లేఖనం చెప్పిన సత్యమది. క్రీస్తు వెలుగులో నడువని, తన వెలుగును లోకానికి ప్రకాశింపనియ్యని ప్రతీ క్రైస్తవులు వెలుగువారమని చెప్పుకున్నా.... వారు చీకటి వారేనని లేఖనం బయల్పరస్తుంది.*

*మనం మహిమనుండి అధిక మహిమ పొందవలసిన వారం. మన వెలుగు (ధనంకాదు) ప్రకాశించాల్సిందే. మీరు దేవుని వలన ప్రకాశిస్తున్నారా? లేక ధనం వలన మీకు గుర్తింపొచ్చిందా? దేవుని వలనైతే అజరామరం. ధనం వల్లనైతే కడకు ఇస్కరియోతుయూదా మరణం తథ్యం. ఇది లేఖన సత్యం. గ్రహించుట అందరికీ అత్యవసరం.*

★ *ధనమును నమ్ముకొనువాడు పాడైపోవును.*

★ **యెహోవా ప్రమాణము చేసియున్నాడు; ఆయన మాట తప్పనివాడు.**

వాగ్దానం నెరవేర్చని వారు లేఖన వ్యతిరేకులే! అందువల్ల మాటిచ్చే ముందే ఆలోచించండి. లేఖన వ్యతిరేకత ఆశీర్వాదాలను దరిచేరనివ్వదు. అందువల్ల ఎంతున్నా మన:శాంతుండదు. ఎందుకంటే శాంతినిచ్చే యేసు (వాక్యం) మీ దగ్గరలేరు కాబట్టి. వాక్య వ్యతిరేక క్రియల్ని మన బ్రతుకుల్లో దినదినం త్రుంచుకొనే అలవాటు చేసుకొనుట మేలు. తద్వారానే దేవుడు తన క్రియల్ని మనయందు లోకానికి కన్పరచి మనల్ని మహిమ పరచుట 'కడవరకూ' చూడగలం.

★ **దినమెల్ల ఆశలు పుట్టుచుండును. నీతిమంతుడు వెనుకతీయక ఇచ్చుచుండును**

పై వాక్యము ఏమంటుందో చూశారుగా! రోజంతా ఏదో ఒకటి కొనాలనో, ఇంకా ఇంకా సంపాదించిదాయాలనో ఆశలు పుడుతూనే ఉంటాయి. అలా చూస్తే... సంవత్సరపొడుగునా.... ఇంకా లోతుగా ఆలోచిస్తే జీవితాంతం వరకు ఆశలు పుట్టి దేవుని పరిచర్యలకు ఇవ్వనివ్వదు. అయితే నీతిమంతుడు అన్నమాట ప్రకారం చేయి వెనుక తీయక ఇస్తాడని దేవుడే పై లేఖనం ద్వారా మనకి బయల్పరుస్తున్నారు. దైవానుకూలురై ఆశీర్వాదాలు పొందుతారో లేక దైవవ్యతిరేకులై'పోతారో' మీ ఇష్టం!

★ **విశ్వాసఘాతుకుల మాటలు ఆయన వ్యర్థము చేయును.**

మనమిచ్చిన వాగ్దానపూర్వకమాటలైనా, దేవుని కొరకు చెప్పేవైనా, మరింకెలాంటివైనా ఫలించాలంటే మనం దేవుని యెడల విశ్వాసులమైయుండాలి. చెప్పిన మాటలు ఫలంచలేదంటే దాని క్కారణం వారు విశ్వాసఘాతుకులేనన్న మాట! ఇవి లేఖన సత్యాలు. అందరూ గ్రహించి అనుసరించి ఆచరించుటమేలు.

## టిప్స్

✻ మిగిలిపోయిన బ్రెడ్‌ను కాసేపు ఓవెన్‌లో ఉంచి పొడిచేసి పులుసుల్లో వేసుకుంటే రుచిగా ఉంటుంది.

✻ టమాటా సాస్ మరింత మృదువుగా రావాలంటే అందులో కొద్దిగా పనీర్ కలిపి చూడండి.

✻ పచ్చళ్లు నిల్వకు ఆగాలంటే అందులో కొద్దిగా పసుపు కూడా వేస్తే సరి.

✻ పసుపు నిల్వ ఉంచిన డబ్బాలో నాలుగు ఎండు మిరపకాయలు వేస్తే పురుగు పట్టదు.

✻ మగ్గు నీళ్లలో చారెడు వంటసోడా వేసి దువ్వెనలను నానబెడితే వాటిలోని దుమ్ము పూర్తిగా పోయి శుభ్రపడతాయి.







❖ ఒకే పరిమాణంలో ఉన్న ఇనుప గొట్టం, మనిషి ఎముకలను పరీక్షిస్తే ఎముకే బలమైనదని తేలింది.

❖ విటమిన్లలో మొదట కనుక్కొన్నది బి1 విటమిన్‌ని.

❖ బొమ్మలు సేకరించే అలవాటున్న వారిని 'ప్లాంగోనాలజిస్ట్' అంటారు.

❖ ఐదు అచ్చులూ ఉండి, అందులో మూడు అచ్చులు వరసగా వచ్చే పదాలు ఆంగ్లంలో రెండే ఉన్నాయి. అవి... abstemious, facetious.



❖ సగటున 70 కిలోల బరువుండే వ్యక్తి అస్థిపంజరం 13 కిలోలు ఉంటుంది.

❖ స్కాట్లాండ్‌లో కోకాకోలా కన్నా పాపులర్ డ్రింక్.. స్థానికంగా తయారయ్యే ఇర్న్ బ్రూ. ఒకప్పుడు అక్కడ మెక్‌డొనాల్డ్స్ సంస్థ రెస్టారెంట్ తెరిచింది. కానీ, అందులో ఇర్న్ బ్రూ అమ్మడం లేదన్న ఏకైక కారణంతో స్థానికులు ఒక్కరుకూడా ఆ రెస్టారెంట్‌కు వెళ్ళేవారు కాదు.

❖ టర్కీకోడి గుడ్లు పెట్టే గూడును 'క్లచ్' అంటారు.

❖ ప్రపంచంలో ఎక్కువమందికి సాధారణంగా వచ్చే నొప్పి వెన్నునొప్పి అని ఒక అధ్యయనం.

❖ పుట్టిన రెండునెలల తర్వాత కానీ కుక్కలు తోక ఊపలేవు.



❖ ప్రస్తుతం భూమ్మీద 70 లక్షల మంది మిలియనీర్లు ఉన్నారని అంచనా.



❖ ఏదైనా గొప్పగా చెప్పేటప్పుడు 'ఆకాశమే హద్దు (ద స్కై ఈజ్ ది లిమిట్)' అంటాం. ఈ వాక్యానికి మూలం ప్రపంచప్రసిద్ధి పొందిన స్పానిష్ నవల 'డాన్‌క్విక్జోట్'లో ఉంది.

❖ ఎండ్రకాయ(పీత) కొండి విరిగిపోతే దాని స్థానంలో మరో కొండి వచ్చే ఏర్పాటు ఉంది.



❖ జనాభా నిష్పత్తి ప్రకారం ప్రపంచంలోని ప్రతి ఐదుగురిలో ఒకరు చైనీయులే.

❖ ఆవు రోజులో సగటున 13 గంటలపాటు పడుకుని, విశ్రాంతి తీసుకునే స్థితిలోనే ఉంటుంది.

❖ సుమేరు నాగరికత కాలంలో 'బీర్'కు కూడా ఒక దేవత ఉండేది. 'నిన్‌కాశి' అనే పేరుతో ఆ దేవతను కొలిచేవారు సుమేరియన్లు.

❖ 'క్యాట్‌నిప్' అనే మొక్కల ఆకులు పిల్లులపై మాదకద్రవ్యంలా ప్రభావం చూపుతాయి. పిల్లులు వాటి వాసన చూసినా, తిన్నా మత్తులో తేలిపోతాయి.

❖ భూమ్యాకర్షణశక్తిని తప్పించు కోవాలంటే రాకెట్ గంటకు 25 వేలకు పైగా మైళ్ల వేగంతో ప్రయాణించాల్సి ఉంటుంది.



# సత్యసువార్త చాటుదాం....



సహోదరి వివేకవతి. జో విజయనగరం

అల కాకోలం విన్నది - ఏలియాకు - ఆహారం - అందించమన్న
మన అత్యున్నత దేవుని - ఆదేశమును.

అడవిలోన మృగరాజు - విన్నది - సింహపుబోనులో -
సంరక్షించమన్న
మన సర్వేశ్వరుని ఆనను.

అలల హోరెత్తించు - సముద్ర తుఫాను విన్నది - ఆగి
నిమ్మళించుమన్న
మన సర్వోన్నతుని - సత్యవాక్కులను.

అలనాడు సముద్రమత్స్యమం విన్నది - సముద్రాన త్రోయబడిన
యోనాను - మ్రింగి వేయమన్న - మహిమాన్వితుని ఆదేశమును.

అపర సృష్టికర్తయైన - ఆది దేవుని - ఆనను - మనుజులెందుకు
-వినకున్నారు? సత్య సువార్త చాటుమన్న - సత్యవాక్కులను?
అందుకే - పదండి ముందుకు - సకల లోకానికి -
సత్య సువార్త చాటుదాం.

# వాచ్‌నైట్

క్రైస్తవులు ఎదురు చూచేది.. చూడాల్సింది
యేసుక్రీస్తు మరలా వచ్చే రాకడకోసమా లేక ఇది వరకే
వచ్చిపోయిన ఎన్నో రాత్రులవంటి ఓ రాత్రికోసమా? ఆలోచించాలి!
-బ్రదర్ వైకెయార్

# విశ్వాసులకో హెచ్చరిక!

ఈ మధ్యకాలంలో కొందరు బోధకులు 'మీ పర్సనల్ ప్రోబ్లమ్స్' మాకు తెలియజేయండి. మీ విషయాలను పరిష్కరిస్తాం, ప్రార్థిస్తాం అంటూ తమ ఈమెయిల్ ఐడిలను ఇస్తూ, మీ విషయాలను రహస్యంగా ఉంచుతామనీ గ్యారంటి ఇస్తున్నారని తెలుస్తోంది. ఆ ఈమెయిల్ ఐడిలు వారి భార్యల పేర్లతో ఉండొచ్చు. స్త్రీలే కదాయని మీ వ్యక్తిగత సమస్యలు ఆ ఈమెయిల్‌కు పంపితే తర్వాత జరిగే పరిణామాలు ఎలా ఉంటాయో చెప్పలేం. అవి ఆయా వ్యక్తులు వాడుకొంటే? ఆలోచించండి. జాగ్రత్తపడండి. భార్యల పేరైనా, స్త్రీల పేరైనా ఉన్న ఈమెయిల్‌లను స్త్రీలే కదా చూస్తారనుకోవద్దని ప్రేమపూర్వకంగా హెచ్చరిస్తున్నాం. ఈమెయిల్‌ను భర్తలూ చూడొచ్చు లేక వేరెవ్వరైనా వారి తాలూకా వారూ చూచే అవకాశముంది. ఈమెయిల్ అడ్రసు స్త్రీ పేరుదైతే దాన్ని చూచే వారు స్త్రీలే అని ఎలా నమ్మగలం? అని మరోసారి గుర్తుచేస్తున్నాం. 'అయితే మన బాధలకు పరిష్కారం? ఇంకెవరు దేవుడే!' మనం చేసే ప్రతి మనవి వినే దేవున్నే మనం కలిగున్నాం. ప్రతి విధమైన శోధన, వేదనలను జయించే శక్తి దేవుడే ఇస్తారు. తద్వారా ఆయన మహిమ పొందుతారు. ఇది మాత్రమే నమ్మండి. మీ వ్యక్తిగత శోధనలు, వేదనలు దేవునికి మాత్రమే చెప్పండి. ఇతరులకు కాదు. ఇట్టి విశ్వాసమే దేవునిలో మీరు బలపడి వాక్యం ద్వారా ఆశీర్వాదాలు పొందగలస్థితినిస్తుందని తెలియజేస్తున్నా. *-ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు*

**<u>లోకోక్తి</u> : నిత్యవిద్యార్థి అనుకుంటె నేర్చుకొనే తత్వం మిమ్మల్ని వెన్నంటే ఉంటుంది. అదే మీ ప్రగతికి తోడ్పడుతుంది. - అనామిక్**

# మెల్కీసెదెకు ఎవరు?

యేసుక్రీస్తని, దేవదూతని ఎవరిష్టమొచ్చినట్లు వారు చెబుతున్నారు. వారి వివరణ బైబిలెంత వరకు సమర్థిస్తుంది? బైబిలేం చెబుతుందో వివరించనున్నాం? రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లు మిస్సవకండి - ఎడిటర్



# FREE BIBLE BOOKS

**WRITE / SMS TODAY**



**Bro. S. VIJAYA PRAKASH**
58-24-22, Sanjeevayya Nagar
Rajahmundry - 533105



**Phone : 0883-2463541 Cell : 9346952065**


# యేసును చూడగోరెను గాని..!

ఒకానొక దినమున యెరికో పట్టణములో సుంకపు గుత్తదారుడు (Chief Tax Collector), ధనవంతుడును, అచటి జనులందరి దృష్టిలో పాపియైన మనుష్యుడగు జక్కయ్య అనునతడు సదరు నగర సంచారమున గల యేసును ఎవరోయని చూడగోరెను. ఆయన రాకతో చుట్టూ జనులు చేరి గుంపులుగా గుమికూడి యున్నందున భౌతికముగ పొట్టివాడైన జక్కయ్య యేసుని చూడగోరి ఆసక్తితో పరుగులు తీసి చెంతనున్న మేడి చెట్టెక్కెను.

యేసు ఆశ్చర్యకరుడని, ఆలోచన కర్తయని, సమాధానాధిపతియనియు ప్రవక్తయైన యెషయా (9:6) ముందుగా వ్రాసిన వివరణ జక్కయ్యకు తెలిసియున్నదా? ఆయనే రక్షకుడని (మత్తయి 1:21, లూకా 2:11), తన పాపములనుండి రక్షించునని తెలియునా? 'దేవుడు మనకు తోడు' అను అర్థమిచ్చు ఇమ్మానుయేలను (మత్తయి 1:23) పేరుగలవాడు, అభిషక్తుడను క్రీస్తు (2:11) లేదా రాబోవు మెస్సీయ (యోహాను 4:25,26) ఆయనేయని గుర్తించినాడా? పెండ్లి కుమారుడు (మత్తయి 9:15), మనుష్యకుమారుడు (8:20) అని యేసుకు మారు పేర్లుగలవని వినియుండెనా? లేక జీవాహారము (యోహాను 6:51), వెలుగు (8:12), పరలోక మార్గము, సత్యము, జీవము (14:6) ఆయనేయని ఆయన తెలుపుట గమనించినాడా? దేవుని గొర్రెపిల్ల (1:29) అని కూడా పిలువబడినట్లు గ్రహించినాడా? యేసే ప్రభువని (అపో.కా. 8:16 & ఎఫెసీ 5:20), కడపటి ఆదామని (1 కొరింథీ 15:45), సర్వాధిపతి (పాలించే రాజు) (1తిమోతి 6:15)యని, రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువని (6:15), శ్రీమంతుడని (6:15) మరియు దేవునికి నరులకును మధ్యవర్తి (2:5)అని వినియున్నాడా? బహుశ ఆయన దావీదు సంతానమని (2తిమోతి 2:8) ఎరిగి యుండవచ్చును. ఆయన ప్రధాన యాజకుడయినా (హెబ్రీ 6:20), సజీవమైన రాయిగా చెప్పబడినా (1పేతురు 2:4), ప్రధాన కాపరియైనా (5:4) లేదా అమూల్యమైన మూలరాయిగా పేర్కొనబడినా (2:6,7) ఆ విషయం జక్కయ్యకు తెలియక పోవచ్చును. యేసు దేవుని కుమారునిగా (1యోహాను 5:13) అంగీకరించబడినట్లు (మత్తయి 16:16) లేక యూదా గోత్రపు సింహమని (ప్రకటన 5:5) తెలియబడకపోవచ్చును. **దేవుని వాక్యమే యేసు నామమని (19:13) నేటికీ కొందరికి తెలియకున్నట్లు నాడు జక్కయ్యకు కూడ తెలియబడకపోవచ్చును.**


యేసు ఆ చోటికి వచ్చినప్పుడు మేడిచెట్టెక్కిన జక్కయ్యను కనుగొని అతన్ని చెట్టుదించి, యింట సంతోషముతో చేర్చుకొనబడి వానితో బసచేసెను. ఫలితముగా జక్కయ్య తన ఆస్తిలో సగము పేదలకును, అన్యాయముగ సంపాదించిన దానిలో ఒకటికి నాలు గంతలు చొప్పున తిరిగి ఎవనిది వానికి చెల్లించుటకు నిర్ణయించెను. అతనిలో వచ్చిన మార్పుకు ప్రతిగా యేసు జక్కయ్య యింటికి రక్షణననుగ్రహించి, అతనిని కూడ అబ్రహాము కుమారునిగా ప్రకటించుటయేగాక, తాను పరము నుండి ఇలకు దిగివచ్చిన కారణమును 'నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెనని' అతనికి వ్యక్తపరచెను (లూకా 19:10)



బ్రదర్ ఎస్.ఆర్. తిరుగుళ్ల
చీపురుపల్లి




## పావురం పరిశుద్ధాత్మ దేవుడా? అలా చెప్పేవారికి, చూపేవారికి బుద్ధిజ్ఞానం ఉందంటారా? బైబిల్లో వచనాలు అర్ధమయ్యాయంటారా?



**సిలువ రూపాన చెక్క, ముళ్ల కిరీటంలా చక్రం, దానికో చున్నీలా కన్పడే వస్త్రం అందంగా కన్పడొచ్చు. కన్పడినంత మాత్రాన అవి క్రీస్తుకు సాదృశ్యం కాదు. సారూప్యాలు అసలేకావు. యేసుని స్ఫురణకు తెచ్చే మానవరూపం ఆ సిలువనే చెక్కపై లేకుంటే దానికి విలువేంటన్నది బైబిల్లో పట్టున్నవారి మాట. అలా బోధించు వారికి అది తెలిసేదెన్నడో? -వైకెయార్**

**పై రెండింటికి సంబంధించిన వివరణ త్వరలో.. 'క్రైస్తవనాడు'ను మిస్సవకండి.**

## మనలో ఎందరికిది తెలుసు!




1631లో ఇంగ్లండ్‌లో ప్రచురించిన బైబిల్ గ్రంథాల్లో ప్రచురణకర్తల నిర్లక్ష్యం వల్ల 'వ్యభిచారం చేయువచ్చు' అనే అర్థం వచ్చే వాక్యం ప్రచురితమైంది. ఈ వాక్యం ఉన్న గ్రంథాలు ప్రపంచవ్యాప్తంగా పదకొండు మాత్రమే ఉన్నాయి. వీటిని 'వికెడ్ బైబిల్స్' అంటారు.

## ఆరాధన ఆదివారమేనా...?!

- ❑ నామకార్థపు ఆరాధనలు
- ❑ పారంపర్య ఆచార వ్యవహార సంబంధ ఆరాధనలు
- ❑ రోజులు,నెలలు, సంవత్సరాల పేరున ఆరాధనలు
- ❑ పండుగలు, పబ్బాలు అంటూ జరిపే ఆరాధనలు ఇకపైనైనా వీడండి

క్రైస్తవుల్లో ఆరాధన విషయంలో అనేక నమ్మకాలున్నాయి. ఒకరోజని ఒకరు, మరోరోజని మరొకరు. కాదు, ఇంకో రోజని కొందరు. ఇలా తర్జనభర్జనలెన్నో జరుగుతున్నాయి. ఆమాత్రం ఈ మాత్రం బైబిల్ పరిజ్ఞానంకలవారు ఈ విషయంలో గలిబిలికి లోనుకాకపోవచ్చు గాని విశ్వాసులు మాత్రం గలిబిలికి లోనౌతున్నారనుట నిర్వివాదం. తమ పేర్లకు ముందు రకరకాల బిరుదులతో ప్రసంగాలు చేస్తున్న ఘనులన్పించుకుంటున్న బోధకులెందరో తమ బోధలవల్ల ఈ విషయంలో మరింత గలిబిలి పరుస్తున్నారు. ఏదో ఓ రోజని నిర్ణయించుకొని, అందు ఓ నాలుగు గంటలు ఆరాధన అంటూ వెళ్లి అందు దేవుని వాక్యానికి అతి తక్కువ సమయం కేటాయిస్తున్న వారెందరో ఉన్నారు. ఇంతకు దేవున్ని ఏదో ఒక రోజు కొంత సమయం ఆరాధించుటకు వెళ్ళుట మంచిదా? లేక ప్రతిదినం అవకాశం దొరికినప్పుడల్లా వాక్యాన్ని ఎరుగుతూ.. అందుకు అనుకూలంగా జీవిస్తూ.. తమని ఎరిగినవారందర్ని ప్రభువు యొద్దకు నడిపించుటకు శక్తిలోపం లేకుండా ప్రయత్నించుట మంచిదా? ఇదే గదా మంచిది. దేవుడు మననుండి ఆశించే ఆరాధనంటే ఇదే గదా! ఇట్టి ఆరాధన క్రైస్తవులైనవారందరూ మరణ పర్యంతము చేయబద్ధులైయున్నారు.

*-బ్రదర్ వైకెయార్*

**STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS**
**ABOUT 'CHRISTAVANAADU' FORTNIGHTLY TELUGU NEWS PAPER**
**FORM - IV**
**(See Rule 8)**

| | | |
|---|---|---|
| Place of Publication | : | Visakhapatnam |
| Periodicity of its Publication | : | Fortnightly |
| Printer's Name | : | Y. Kanaka Raju |
| Nationality | : | Indian |
| Address | : | Flat No. 208,Ramya Residency, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 530 040. |
| Publisher's Name | : | Y. Kanaka Raju |
| Nationality | : | Indian |
| Address | : | Flat No. 208,Ramya Residency, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 530 040. |
| Editors' Name | : | Y. Kanaka Raju |
| Nationality | : | Indian |
| Address | : | Flat No. 208,Ramya Residency, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 530 040. |

I, **Y. Kanaka Raju,** hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

**February 2012** Sd/- **Y. kanaka Raju**

***టిప్స్ :***

❖ క్యారట్ల ముచ్చిక భాగాన్ని తొలగించి గాలి చొరని బ్యాగ్‌లో పెట్టి ఫ్రిజ్‌లో భద్రపరిస్తే చాలా కాలం పాటు తాజాగా ఉంటాయి.

❖ పనీర్ ముక్కలు వేయించాక గట్టిపడిపోకుండా కాస్త మృదువుగా ఉండాలంటే.. ఓ క్షణం వేడినీటిలో ముంచి తీసి వేయించాలి.

**CHRISTAVANAADU REGD. NEWS PAPER RNI APTEL /2006/17980**
***Head Office :*** Flat No. 208, Ramya Residency Ambedkar Nagar, Arilova, Visakhapatnam-530 040 Andhra Pradesh, India.
**9490266640, 9346960601**
***Branches :*** **MEDAK** (SADASIVPET) **HYDERABAD** (BHEL) **SKLM** (CHILAKAPALEM JN.) & **EAST GODAVARI** (SAMALKOT JN.)
e-mail : christavanaadu1@yahoo.co.in / y_kanakaraju1@yahoo.co.in

# వీరి బోధల్లో తప్పుల్లేవా?



**జయశాలి**
**పి.డి. సుందరరావు**
**విశాఖ**



**డా. ఎఫ్రాయిమ్**
**(ఎస్.ఎమ్. నాయుడు)**
**హైద్రాబాద్**



**అపొస్తలుడు**
**రంజిత్ ఓఫీర్**
**హైద్రాబాద్**



**బొంకూరి జాన్**
**హైద్రాబాద్**

ప్రభువునందు ప్రియులకు! నేడు క్రైస్తవలోకంలో అనేకమంది తమ బోధలతో విశ్వాసులను గలిబిలి చేస్తున్నారు. ఎవరి సామ్రాజ్యాన్ని వారు పెంపొందించుకొనుటకై మక్కువ చూపుచున్నారు. వారి బోధ తప్పని వీరు, వీరి బోధ తప్పని వారు ఒకరిపై ఒకరు బురదజల్లుకుంటున్నారు. ఇవి చూసిన ఎందరో ఏది యథార్థమైన బోధ అంటూ ప్రశ్నించుకుంటున్నారు. ఎవరిబోధ నమ్మాలన్న మీమాంశలోనూ కొట్టుమిట్టాడుతున్నారు. ఇది క్రైస్తవనాడు దృష్టికొచ్చింది. ఎవరేం చెప్పినా వినండి. అవి బైబిల్లో గల వచనాలకు అనుకూలంగా ఉన్నవో, లేవోనన్నది పరీక్షించండి. ఇది బైబిల్ చెప్పిన మాట. మీకంతటి బైబిల్ పరిజ్ఞానం లేకుంటే మీకు తెలిసిన కొందరు బోధకులతోనైనా వాటి విషయమై చర్చించండి.అప్పుడు మీకు కొంత అవగాహనొస్తుంది. తద్వారా వాక్యమందు మరింత ఆసక్తి కలుగుతుంది. దేవుని (వాక్యం) విషయంలో ఇట్టి ఆసక్తే మనల్ని దైవాపేక్షవైపు నడుపుతుంది. ఇలా ఉన్నవారు దుర్భోధల బారిన పడరు, తమ బ్రతుకులను నరకంలోకి వెళ్ళకుండా వాక్యంద్వారా భద్రం చేసుకోగలరు. వారే దేవునికిష్టులు. అందువల్ల ఎవరిబోధలైనా, వారెంతటివారైనా వారి బోధ తప్పని తెలిస్తే తక్షణం ఖండించుట నేర్చుకోండి. వారేమనుకుంటారోనన్నదానికి ప్రాముఖ్యతనివ్వకండి. వారేమనుకున్నా మీకేంకాదు. దేవుడు ఏమనుకుంటారోనన్న దానికే ప్రాముఖ్యతనివ్వండి. తద్వారా దైవాశీర్వాదాలు పొందండి. ఇక్కడివ్వబడిన వీరి బోధల్లోనే కాదు, అనేకులు ప్రముఖులనుకుంటున్న మరనేకమంది బోధకుల బోధల్లోనూ తప్పులుండొచ్చు. మన బ్రతుకుల్లో తప్పులుంటే వాక్యంద్వారా సరిచేయుట దేవునికి తగును. అదే బోధ తప్పైతే? దాన్ని నమ్మినవారందరూ ప్రభువు చెప్పినట్లు గుంటలోనే (నరకంలో) పడతారు. జాగ్రత్త సుమా!

**వీరి తప్పుడు బోధలు అందుకు సంబంధించిన సరైన బోధలు మార్చి లేక ఏప్రియల్ 'క్రైస్తవనాడు' పేపర్లో చదవండి. సత్యమేంటో ఎరగండి.**

రాబోవు సంచికల్లో మరనేకమంది చిత్రాలు వారి తప్పుడు బోధలు ఇస్తాం. అలాగే, ఘనులన్పించుకుంటూ తప్పుడు బోధలు బోధించే వారి వివరాలు మీకేమైనా తెలిస్తే మాకు తెలియజేయాలని పాఠకులను కోరుతున్నాం.

సంచలనం!

# పిల్లలు పాపులు కారు

## 'అసలైన ప్రశ్న - సిసలైన జవాబు' కార్యక్రమంలో రక్షణ టి.వి. కూడా ఈ విషయంలో తప్పుడు జవాబు ఇచ్చింది.

**దుర్భోధకులకు కనువిప్పు కలిగించే వివరణ... చదవండి.. అందరితోనూ పంచుకోండి! దేవుని గ్రంథాన్ని ఆయన చిత్తానుసారమే అందరూ ఎరగాలి. అందుకు విరుద్ధంగా బోధించువారు దైవోగ్రతకు పాత్రులై నశిస్తారు. పిల్లలు పుట్టుకతోనే పాపులంటూ బోధించే కోవలో మీరుంటే తక్షణమే మార్పుచెందాలి. దేవుని ఎదుట సరిచేసుకోవాలి. అది అట్టివారికి క్షేమకరం.**

మనుష్యులు జన్మతోనే పాపులని బోధించుట బోధకుల అవగాహనా రాహిత్యమే. అందెట్టి సందేహం లేదు. 'లేఖనాలను ఎరుగకయే పొరబడుచున్నారన్న' యేసు మాటలకు సాక్ష్యులే వారు. క్రైస్తవులైనవారందరూ ముందుగా ఎరగాల్సింది బైబిలునందున్న లేఖనాలు వాటి భావాలు. కాని మనలో ఎందరో గొప్పవాళ్లమనుకునే వారు సహితం అవి చదవరు. వారి పిల్లలసలే చదవరు. లోకంలో జ్ఞానమనుకొనే బ్రతకనేర్చిన పుస్తకాలను ఎంత ధర చెల్లించైనా కొంటారు.. చదువుతారు. వాటిని తమ పిల్లలకు అభ్యసింపజేయుటకు బహు ప్రయాస పడతారు. బైబిలు అన్నిటికంటే గొప్పదన్న కనీసజ్ఞానం క్రైస్తవులకే లేకుంటే ఇక ఇతరులకు ఏం తెలుస్తుంది? ఎవరు తెలుపుతారు? ఆలోచించాలి.

బైబిలు ఎరుగుట కేవలం సేవకులకే కాదు. క్రైస్తవులైన వారందరికి అవసరం. అపుడే ఇతరులకు చెప్పగలం. వారి ప్రశ్నలకు సందేహాలకు తగు సమాధానాలివ్వగలం. ఇది దేవుని చిత్తం. నెరవేర్చుట అందరికీ అవశ్యం.

మనం పుట్టుకతోనే (జన్మత:) పాపులని బోధించు వారందరూ ఎలా పొరబడ్డారో అందరికీ తెలియాలన్న ఆసక్తే నన్నిలా పురిగొల్పింది. లేఖనాలను ఉన్నదున్నట్లు చెప్పుట ఆశీర్వాదకరమన్నది బాగుగా ఎరిగిన కుటుంబం మాది. ఇలాంటి వివరణ లిచ్చేటప్పుడు దేవుడేమనుకుంటున్నారోనన్నదానికే ప్రాముఖ్యతనిస్తామేగాని ఎవరేమనుకున్నా ఖాతరు చెయ్యం. మనుష్యులను మభ్యపరచి బ్రతకాలన్న అత్యాశల్లేవు మాకు. భ్రమపరచు ఆత్మకు దాసులైన వారిని విడిపించి దేవుని వాక్యంలో బలపర్చుటే 'క్రైస్తవనాడు' ఏకైక లక్ష్యం. అందుకు మమ్మల్ని నిరంతరం నడిపే తండ్రియైన దేవుడు, ఆయన కుమారుడైన యేసుక్రీస్తు, పరిశుద్ధాత్మునిగా ఆయనతో మా అన్యోన్య సహవాసమే మా బలం. అందుకు 'దేవునికి స్తోత్రము'

### లేఖనము... అనేకులు పొరబడిన విధానము

**'బైబిల్లో మనుష్యులు పుట్టుకతోనే పాపులని ఎక్కడా లేదు' ఈ విషయం అందరూ ఎరుగుట అత్యవసరం.**

ఇది దుర్భోధకులకు ఆశ్చర్యం కలిగించకపోగా వెక్కసంగా అన్పించొచ్చు. కాని వాక్యాసక్తి పరులకు హృదయానందాన్ని ఇస్తుందన్నది నిజం. దేవుడు మనల్ని పాపులుగా పుట్టించి ఈ లోకాన ప్రవేశింపజేయుటలేదు. అందువల్ల మనుష్యులు జన్మత: పాపులన్న వారందరూ దైవ దూషణ చేయువారి కోవకు చెందేవారే. **తల్లి గర్భంలో మనల్ని దేవుడే నిర్మిస్తున్నారని** వాక్యం చెబుతుంది. దేవుడు నిర్మించేది పాపాన్నా? ఆలోచించాలి. అలాగే తనయొద్దకొచ్చే చిన్నవారిని ఆటంకపరచొద్దు, పరలోకరాజ్యం ఈలాంటి వారిదేనన్నారు యేసు. మీరు మారుమనస్సు పొంది చిన్నపిల్లలవంటి వారైతేతప్ప పరలోకరాజ్యంలో ప్రవేశించలేరనీ అన్నారు. ఈ మాటలను బట్టి **చిన్న పిల్లలు పాపులైతే పరలోకరాజ్యం పాపులతో నిండుతుందా?** జవాబు చెప్పాలి! ఇది గమనార్హమైన సంగతి. గమనించనివారు దుర్భోధకులే సుమా!

పై మాటలద్వారా యేసు అక్కడున్నవారిని మారుమనస్స పొందమంటున్నారు. చిన్నపిల్లల్లా మారాలంటున్నారు. అంటే చిన్నపిల్లలు పరలోకరాజ్యార్హులే గదా. దాన్ని తోసిరాజని ఆ చిన్నపిల్లలను పాపులనవచ్చునా? ఇది హేయమైన బోధగా అట్టి దుర్భోధకులకు అన్పించకపోవుట కడుశోచనీయం.

అట్టి దుర్భోధకులు చూపుచున్న వచనాలు కొన్ని ఉన్నాయి. వాటిలో ఇదొకటి..

**★ ఏ భేదమును లేదు; అందరును 'పాపముచేసి' దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు.**

పై వాక్యాన్ని అట్టివారు 'అపార్ధము' చేసుకొని భ్రమపరచు ఆత్మకు లోనై మనుష్యులందరూ పాపులని బోధిస్తున్నారు. వారెలా భ్రమపరచబడ్డారో మీకిప్పుడు తెలుస్తుంది.. చదవండి.

వాక్యంలో 'పాపముతో జన్మించి' 'జన్మపాపులై' దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారని లేదుగా! పాపము 'చేసి' అని ఉంది. అంటే పాపము మనుష్యులకు వంశపారంపర్యంగా రాదు. మరి పాపమెలా వస్తుంది? అని ఆలోచిస్తే.. పాపము 'చేస్తేనే' వస్తుందని పై వాక్యం చెప్పింది. చిన్నపిల్లలు పాపము చేయరన్నది గమనార్హమైన సంగతి. మనుష్యులు పాపులుగా ఎలా మారుతున్నారో దేవుడే చెబుతున్నారు అదీ చదవండి.

**★ మనుష్యులు వేటిని 'చేసి' పాపులగుదురో...**

చేయుట వల్లనే పాపం వస్తుంది. దీన్ని రుజువుపరచు మరికొన్ని వచనాలు చదవండి.. చేయుటవల్లే పాపం వస్తుందని గ్రహించండి. అలాగే ఎవని పాపం వానికే వర్తిస్తుందన్నదీ ఎరగండి.

**★ మనుష్యులందరు నా వశములో ఉన్నారు... 'పాపము చేయువాడెవడో' వాడే మరణము నొందును**

**★ నీతిమంతుడు తన నీతిని విడిచి 'పాపము చేసిన' పక్షమున ఆ పాపమును బట్టి అతడు మరణమునొందును.**

పై వాక్యాల్లోనూ 'పాపము చేయువాడే' మరణిస్తాడని దేవుడే చెప్పగా దాన్నీ గ్రహింపని వారు దౌర్భాగ్యులు కారా? పాపం దానంతటదే వంశపారంపర్యంగా సంక్రమిస్తుందనలేదు. 'పాపము చేస్తేనే' పాపులమవుతామన్నది దైవోద్దేశం. దైవోద్దేశాలకే విధేయులమవాలి. ఇందుకెన్నో వచనాలున్నాయి. అందుకొన్ని మాత్రమే మీరు పైన చదివారు.

దుర్భోధకులు మనుష్యులు జన్మత: పాపులని చెప్పే మరో వచనం... దాని వివరణా చదవండి.

**★ నేను పాపములో పుట్టిన వాడను. పాపములోనే నా తల్లి నన్ను గర్భమున ధరించెను.**

పై వాక్యాన్నిబట్టి దుర్భోధకులు జన్మపాపులంటారు. అది తప్పు. సత్యవాక్యాన్ని సరిగా విభజించుట వారికి తెలియకే వారలా భ్రమపడతారు. విభజించుటెలాగో చూడండి. ఈ వాక్యంలో దావీదు పాపము'లో' పుట్టాననంటున్నాడా? లేక పాపము'తో' పుట్టాననంటున్నాడా? గమనించండి! ఆయన పాపము'తో' పుడితే జన్మత: పాపియే. అందెట్టి సందేహంలేదు. కాని ఆయన పాపము'లో' పుట్టాననంటున్నాడు. అంటే నేను విశాఖ'లో' పుట్టగలనే గాని విశాఖ'తో' పుట్టలేను. అంటే నేను పుట్టేటప్పటికే 'విశాఖ' ఉందన్నమాట. కాబట్టి అందు'లో' పుట్టాననగలను. దావీదు కూడా అదే అంటున్నాడు. నేను పాపం'లో' పుట్టానని. ఆయన పుట్టేటప్పటికే లోకంలో ఆజ్ఞాతిక్రమంవల్ల వచ్చిన పాపం ఉందని. అప్పట్లో అక్కడ పాపం లేదనగలరా? అనలేము. ధర్మశాస్త్రమున్నా ఆనాటి జనాంగము పాపము చేయుచునే ఉన్నారు. **పిల్లలు తప్ప బాలుర నుంచి పెద్దలైన వారందరూ పాపము చేస్తూనే ఉన్నారు.** తద్వారా పాపులైయున్నారు. బాలురనుంచి వృద్ధుల వరకు కోరికలెలా ఉంటాయో, పాపం చేసేందుకు వారెలా ఎగబడతారో వాక్యంలోనే చూడండి...

**★ 'బాలురును' వృద్ధులును ప్రజలందరును నలుదిక్కులనుండి కూడివచ్చి ఆ యిల్లు చుట్టవేసి, లోతును పిలిచి- ఈ రాత్రి నీ యొద్దకు వచ్చిన మనుష్యులు ఎక్కడ? మేము వారిని 'కూడునట్లు' మా యొద్దకు వారిని వెలుపలికి తీసుకొని రమ్మని అతనితో చెప్పగా...**

చదివారుగా! బాలురు, వృద్ధులు, ప్రజలు లోతు ఇంట్లోనున్న వారితో 'కూడాలట'. అంటే శారీరకంగా వారిని అనుభవిస్తామంటున్నారు. అందుకు లోతు ఒప్పక ఏమంటున్నాడో చదవండి..

**★ ఇంత పాతకము కట్టుకొనకుడి; ఇదిగో పురుషుని 'కూడని' యిద్దరు కుమార్తెలు నాకున్నారు.**

ఈ వాక్యాలను గమనిస్తే పాపమన్నది మనలో బాలుర దశనుండే ప్రవేశిస్తుందని సుళువుగా తెలిపారు దేవుడు. అందుకే బాలుని ఎలా పెంచాలో వ్రాయించారు. అదీ చదవండి... లేఖనాలకే విలువివ్వండి. అవి మనల్ని గొప్పజేస్తాయి.

**★ 'బాలుడు' నడువవలసిన త్రోవను వానికి నేర్పుము. వాడు 'వృద్ధుడైనప్పుడు'ను దాని నుండి తొలగిపోడు.**

చూచారా! దైవోద్దేశ్యాలెన్నడూ ఒకదానితో ఒకటి విభేదించవు. అవగాహనారాహిత్యమే తప్పు త్రోవకు తీసుకెళ్తుంది. పై వాక్యం ద్వారా దేవుడు మనకు నేర్పుతున్నదిదే. పసిపిల్లలు బాలురైనప్పటి నుంచే దైవజ్ఞానాన్ని వారికి నేర్పాలి. అంటే వాక్యమనే త్రోవలో వారిని నడపాలి. వృద్ధులైనప్పటికీ అనగా చనిపోయేవరకు వారు త్రోవ తప్పరని దేవుడే తన వాక్యం ద్వారా మనకు గ్యారంటీ ఇస్తున్నారు. ఇంతకుమించి ఇంకేం కావాలి. దేవుని (వాక్యము) అవసరం బాల్యంనుంచే గాని బాల్యానికి ముందర అవసరంలేదని గుర్తించండి. బాల్యానికి ముందు వారికి పాపమేంటో తెలియదు. చేయరుకూడా! బోసి నవ్వులతో తల్లి ప్రక్క పడుకునే బిడ్డను, మన చేతుల్లో ఆడుతూ సంతోషంగా కల్మషం లేని నవ్వులతో మురిపించే పసిపిల్లలను పాపులని బోధిస్తున్నవారిని ముమ్మాటికి దైవ ద్రోహులే అనగా వాక్య ద్రోహులే. దేవుని మనసెరుగని కఠినులుగానే వారిని భావించాలి. అంత కఠినత్వం, కర్కశత్వం హేయం. పసిపిల్లలు దైవసమానులనే అన్యులకున్నపాటి అవగాహన పిల్లలను పాపులని బోధించు దుర్భోధకులకు ఉండకపోవుట కడుశోచనీయం. చెప్పాల్సిందేదో చెప్పాం. దేవుని తీర్పులోకి ఈ వివరణ ద్వారా అట్టి వారందర్నీ తెచ్చాం. ఇంకా ఎవరికైనా సందేహాలుంటే మాకు వ్రాయవచ్చు. తదుపరి 'క్రైస్తవనాడు' పేపర్లలో వాటినీ సరిగా విభజించి వివరిస్తాం. దేవుడు తన వాక్యమందు ఆసక్తి ఉన్నవారిని ప్రేమిస్తారు. అందుక్కారణం వారు దేవుని ప్రేమించారు గనుక. దేవుని అనగా వాక్యాన్ని ప్రేమించువారికి సమస్తం సమకూడి జరుగుతాయని రోమా పత్రికలో ఆయనే భరోసా ఇచ్చారు. వాక్యం ద్వారా తమ్మును తాము తగ్గించుకొని జీవించుట కిష్టపడు వారందర్నీ దీవిస్తారు. 'క్రైస్తవనాడు'కు అదే ఆశీర్వాద కారణమైంది. మరిన్ని విషయాలు తెలిపేందుకు మా కొరకు మీ కుటుంబ ప్రార్ధనల్లో 'క్రైస్తవనాడు' గుర్తుచేసుకోమని పాఠకులను కోరుతున్నాం.



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, Flat No. 208,Ramya Residency, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9490266640,9346960601. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20*